





# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 224 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శుక్రవారం 13 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 224 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 13 FRIDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00


## ఆ ఆఫీసుకో దండం-తిరిగిచ్చేసిన పవన్-చంద్రబాబుకు లేఖ..



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. విజయవాడలో ప్రభుత్వం తనకు కేటాయించిన క్యాంప్ ఆఫీసును తిరిగి ఇచ్చేశారు. ఈ మేరకు ఇవాళ సీఎం చంద్రబాబుకు ఓ లేఖ రాశారు.తనకు మరో క్యాంపు కార్యాలయం ఉన్నందున దీన్ని తిరిగి ఇచ్చేస్తున్నట్లు ఇందులో తెలిపారు. విజయవాడ నగరంలో ఇంత విశాలమైన క్యాంపు కార్యాలయం తనకు కేటాయించినందుకు చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టగానే పవన్ కళ్యాణ్ కు విజయవాడలోని జలవనరులశాఖకు చెందిన గవర్నర్ పేట క్యాంపు కార్యాలయాన్ని కేటాయించారు. అయితే మొదట్లో ఇక్కడకు వచ్చిన పవన్.. ఆ తర్వాత మాత్రం క్రమంగా దూరమయ్యారు. ప్రస్తుతం మంగళగిరిలోని తన నివాసంలోనే ఎక్కువగా ఉంటున్న పవన్ కళ్యాణ్.. విజయవాడ క్యాంపు కార్యాలయాన్ని వదిలేయాలనే నిర్ణయానికి వచ్చారు. ఈ మేరకు చంద్రబాబుకు లేఖ రాశారు. ఫర్నిచర్ తో సహా భవనం వెనక్కి ఇచ్చేస్తున్నట్లు పవన్ అందులో తెలిపారు.వాస్తవానికి ఈ క్యాంపు కార్యాలయానికి నెగెటివ్ సెంటిమెంట్ ఉంది. ఇందులో గతంలో ఉన్న మంత్రులంతా ఆ తర్వాత ఎన్నికల్లో ఓటమి పాలై పదవులు కోల్పోయారు. వీరిలో కొందరు రాజకీయంగా అప్రాధాన్యంగా మారిపోయారు కూడా. వీరిలో టీడీపీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, వైసీపీ మంత్రులు బొత్స సత్యనారాయణ, అనిల్ కుమార్ యాదవ్ ఉన్నారు. వీరంతా తమ హయాంలో ఈ ఆఫీసునే నివాసంగా మార్చుకుని ఉన్నారు. కానీ ఆ తర్వాత రాజకీయంగా దెబ్బతిన్నారు. దీంతో వాస్తుపరంగా మంత్రులకు బెజవాడ క్యాంపు కార్యాలయం కలిసి రాదనే ప్రచారం ఉంది.

## పారాలింపిక్స్ విజేతలతో ప్రధాని మోదీ ఆత్మీయ సమావేశం..



న్యూఢిల్లీ : పారిస్ వేదికగా జరిగిన పారాలింపిక్స్ భారత అథ్లెట్లు సత్తా చాటారు. మొత్తం 29 పతకాలను సాధించారు. స్వదేశానికి చేరుకున్న విజేతలతో ప్రధాని మోదీ దిల్లీలోని తన అధికారిక నివాసంలో సమావేశమయ్యారు. అథ్లెట్లను అభినందించారు. దేశం కోసం వారు చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా వారితో కాసేపు ముచ్చటించారు.'అంతర్జాతీయ వేదికపై సత్తా చాటిన భారత అథ్లెట్లు 29 పతకాలను సాధించడం అభినందనీయం. వారి అంకితభావంతోనే ఇది సాధ్యమైంది. ఎంతోమందికి ఇది స్ఫూర్తిదాయకం" అని ఎక్స్‌లో ప్రధాని మోదీ ప్రశంసించారు. తాజాగా అథ్లెట్లతో మోదీ ముచ్చటిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ భేటీలో కేంద్ర క్రీడా మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, పారాలింపిక్స్ కమిటీ ఆఫ్ ఇండియా (పీసీఐ) హెడ్ దేవేంద్ర జజారియా కూడా పాల్గొన్నారు.పారాలింపిక్స్‌లో ఆర్చరీ విభాగంలో స్వర్ణం సాధించిన హర్విందర్ సింగ్.. ప్రధానితో జరిగిన సమావేశంలోని విశేషాలను మీడియాతో పంచుకున్నాడు. "ప్రధాని మమ్మల్ని ఎంతో ప్రోత్సహించారు. మా బృందాన్ని ప్రశంసించారు. క్రీడా సిబ్బందితో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా నా బాణాన్ని ప్రధానికి బహుమతిగా ఇవ్వడం సంతోషంగా ఉంది" అని పంచుకున్నాడు. కాగా.. ఇటీవల పారిస్‌లో జరిగిన పారాలింపిక్స్‌లో భారత్ అథ్లెట్లు అసాధారణ ప్రతిభ కనబరిచారు. ఏకంగా 29 పతకాలు సాధించి ఔరా అనిపించారు.ఇందులో అత్యధిక మెడల్స్ అథ్లెటిక్స్‌లోనే రావడం విశేషం. ఈ విభాగంలో నాలుగు స్వర్ణాలు సహా 17 పతకాలు వచ్చాయి. ఓవరాల్‌గా ఏడు స్వర్ణాలు, 9 రజతాలు, 13 కాంస్యాలతో 18వ స్థానంలో నిలిచింది. పారాలింపిక్స్ చరిత్రలో భారత్ అత్యధిక పతకాలు సాధించడం ఇదే తొలిసారి. 2020లో నిర్వహించిన టోక్యో పారాలింపిక్స్‌లో 5 స్వర్ణాలు సహా 19 పతకాలను భారత్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ సారి అంతకు మించి పతకాల పంట పండించింది.

## వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి ఇక లేరు



అమరావతి: ప్రముఖ రాజకీయవేత్త, వామపక్ష యోధుడు, సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) కన్నుమూశారు. ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్‌తో దిల్లీ ఎయిమ్స్‌లో కొద్ది వారాలుగా చికిత్స పొందిన ఆయన ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచారు.ఆర్థికవేత్త, సామాజిక కార్యకర్త, కాలమిస్ట్‌గా గుర్తింపు పొందిన ఏచూరి.. 1992 నుంచి పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఉన్నారు. 2005 నుంచి 2017 వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు.

**బాల్యం హైదరాబాద్‌లోనే..**

సీతారాం ఏచూరి మద్రాస్ (ప్రస్తుతం చెన్నై)లో తెలుగు కుటుంబంలో 12 ఆగస్టు 1952న జన్మించారు. ఆయన తండ్రి సర్వేశ్వర సోమయాజుల ఏచూరి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషన్‌లో ఇంజినీర్. తల్లి కల్పకం ఏచూరి ప్రభుత్వ అధికారి. ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎస్ మోహన్ కందాకు మేనల్లుడు. ఏచూరి బాల్యం హైదరాబాద్‌లోనే గడిచింది. ఇక్కడి ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. అనంతరం దిల్లీకి వెళ్లి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్‌లో చేరారు. 1970లో సీబీఎస్‌సీ హయ్యర్ సెకండరీ పరీక్షల్లో ఆల్ ఇండియా ర్యాంకర్‌గా నిలిచారు. ప్రఖ్యాత సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థికశాస్త్రంలో బీఏ పూర్తి చేశారు. జేఎన్‌యూ నుంచి ఎంఏ పట్టా పొందారు. అక్కడే పీహెచ్‌డీలో చేరినా.. ఎమర్జెన్సీ సమయంలో అరెస్టు కావడంతో దాన్ని కొనసాగించలేకపోయారు. సీతారాం మొదటి భార్య ఇంద్రాణి మజుందార్. జర్నలిస్టు సీమా చిశ్తీని రెండో వివాహం చేసుకున్నారు. ఆయనకు ముగ్గురు సంతానం.

**విద్యార్థి నేతగా రాజకీయాల్లోకి..**

ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థి నేతగా 1974లో సీతారాం ఏచూరి రాజకీయ ప్రస్థానం మొదలైంది. 1975లో జేఎన్‌యూ విద్యార్థిగా ఉన్నప్పుడు సీపీఎంలో చేరారు. ఎమర్జెన్సీ సమయంలో అరెస్టయిన వారిలో ఆయన కూడా ఒకరు. జేఎన్‌యూ స్టూడెంట్స్ యూనియన్‌కు మూడుసార్లు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. సీపీఎం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కరాత్‌తో కలిసి జేఎన్‌యూను వామపక్ష కోటగా మార్చారు. ఎస్‌ఎఫ్‌ఐ ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. 1984లో సీపీఎం కేంద్ర కమిటీలో చేరారు. 1992లో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2005లో పశ్చిమ బెంగాల్ నుంచి తొలిసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2015లో విశాఖపట్నంలో జరిగిన 21వ సీపీఎం మహాసభల్లో **(మిగతా 4వ పేజీలో)**

## రాజీనామాకూ సిద్ధమే..! బెంగాల్ సీఎం మమతా బెనర్జీ



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ హత్యాచార ఘటనకు వ్యతిరేకంగా నిరసనలు కొనసాగిస్తున్న జూనియర్ వైద్యులకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య చర్చల విషయమై ప్రతిష్టంభన కొనసాగుతున్న వేళ సీఎం మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రజల ప్రయోజనం కోసం అవసరమైతే తాను రాజీనామా చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఆర్జీ కర్ ఘటనలో బాధితురాలికి న్యాయం చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. వైద్యులతో సమావేశం కోసం గురువారం దాదాపు రెండు గంటలపాటు ఎదురుచూశానని, అయినప్పటికీ వారి నుంచి స్పందన లేకుండా పోయిందని తెలిపారు. నేటితో ఈ సమస్యకు తెరపడుతుందని ఆశించిన రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెబుతున్నానన్నారు."ప్రస్తుతం ఈ కేసు కోర్టు పరిధిలో ఉంది. అందువల్ల.. జూనియర్ వైద్యులు డిమాండ్ చేసినట్లు చర్చలను ప్రత్యక్ష ప్రసారం చేయలేం. అయితే.. ఈ భేటీ వీడియో రికార్డింగ్‌కు ఏర్పాట్లు చేశాం. సుప్రీంకోర్టు అనుమతితో ఆ ఫుటేజీని వైద్యులకు అందజేస్తాం. చర్చలు జరిపేందుకు ఇప్పటికే మూడుసార్లు యత్నించాను. వైద్యులు విధులకు దూరంగా ఉండటంతో ఏడు లక్షల మంది రోగులు ఇబ్బందులు పడుతున్నారు. 27 మంది మృతి చెందారు. ఆందోళన చేస్తున్న జూనియర్ డాక్టర్లపై ఎలాంటి చర్యలు తీసుకోను. పెద్దవాళ్లం కాబట్టి వారిని క్షమిస్తాను" అని మమతా బెనర్జీ చెప్పారు.హత్యాచార బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా వైద్యవిద్యార్థులు చేస్తున్న నిరసనలు నెల రోజులకుపైగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వారితో చర్చలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం చర్చలకు రావాలని ఆహ్వానించగా.. 30 మంది ప్రతినిధులకు అనుమతించాలని, ఈ భేటీని ప్రత్యక్ష ప్రసారం చేయాలంటూ వారు షరతులు విధించారు. వాటిని తిరస్కరించిన ప్రభుత్వం.. గురువారం మరోసారి చర్చలకు ఆహ్వానించింది. ఈ క్రమంలోనే వైద్యులు రాష్ట్ర సచివాలయానికి చేరుకున్నప్పటికీ.. సమావేశానికి హాజరుకాలేదు.

## ఏపీలో మరో ఎన్నికల సంగ్రామం-షెడ్యూల్ విడుదల చేసిన ఈసీ





అమరావతి: ఏపీలో సార్వత్రిక ఎన్నికల తర్వాత మరో ఎన్నికల సంగ్రామానికి తెర లేచింది. రాష్ట్రవ్యాప్తంగా ఏడు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఎన్నికలకు వీలుగా ఈసీ ఇవాళ షెడ్యూల్ విడుదల చేసింది.ఇందులో భాగంగా త్వరలో ఆయా నియోజకవర్గాల పరిధిలో విడివిడిగా ఎన్నికల నోటిఫికేషన్లు విడుదల కాబోతున్నాయి. దీంతో ఈసారి ఎన్నికల్లో అధికార కూటమికీ, విపక్ష వైసీపీకి మధ్య గట్టి పోటీ నెలకొంటుందని భావిస్తున్నారు. రాష్ట్రంలోని శాసనమండలిలో ప్రస్తుతం మూడు పట్టభద్రుల స్థానాలు ఖాళీగా ఉన్నాయి. వీటిలో కృష్ణ -గుంటూరు, గోదావరి జిల్లాలు, విజయనగరం- శ్రీకాకుళం-విశాఖ జిల్లాల స్థానాలు ఉన్నాయి.

## అమరావతిలో భూ కేటాయింపుల పరిశీలనకు మంత్రివర్గ ఉపసంఘం



అమరావతి: సీఆర్డీఏ పరిధిలో వివిధ ప్రభుత్వ రంగ సంస్థలకు భూ కేటాయింపుల అంశాన్ని పరిశీలించేందుకు ప్రభుత్వం ఆరుగురు మంత్రులతో మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది.ఈ ఉపసంఘంలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ, గనులు,ఎక్సైజ్ శాఖమంత్రి కొల్లు రవీంద్ర, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సంధ్యారాణి, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్, పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్‌లు సభ్యులుగా ఉంటారు.కన్వీనర్‌గా పురపాలక శాఖ కార్యదర్శి, ప్రత్యేక ఆహ్వానితులుగా ఆయా శాఖల కార్యదర్శులు ఉండనున్నారు. గతంలో జరిగిన భూ కేటాయింపులపై సమీక్ష, కేటాయించిన భూమి వినియోగంపై అంచనా వేసి అవసరమైన మార్పులను మంత్రుల కమిటీ సూచించనుంది. అభ్యర్థనల పరిశీలన, వివిధ రంగాలలోని ప్రపంచ స్థాయి సంస్థలను గుర్తించి అమరావతిలో ఏర్పాటు చేసేందుకు అవసరమైన సహకారం అందించనుంది. వివిధ సంస్థల భూ కేటాయింపు పురోగతిని పర్యవేక్షించి ప్రభుత్వానికి మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులు చేయనుంది.

## తిరుపతి జిల్లాలో రోడ్డు ప్రమాదం.. ముగ్గురి దుర్మరణం!




చంద్రగిరి: తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసు కుంది. చంద్రగిరి మండలం భాకరాపేట కనుమ రహదారిలో కలకడ నుంచి చెన్నైకి టమాటోల లోడుతో వెళ్తోన్న కంటైనర్ లారీ అదుపుతప్పి.తిరుపతి నుంచి పీలేరు వైపు వెళ్తోన్న కారు, బైకుపై పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం కారణంగా వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. కంటైనర్‌లో కింద ఉన్న కారులో ఎంత మంది ప్రయాణిస్తున్న దానిపై ఇంకా స్పష్టత లేదు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఘటనలో ముగ్గురు మృతి చెందినట్లు తెలుస్తోంది.

## జగన్, చంద్రబాబులను టార్గెట్ చేసి రైతుల పరిహారంపై వైఎస్ షర్మిల నయా డిమాండ్



అమరావతి: ఏపీలో వరదలకు దెబ్బ తిన్న పంటనష్టం ఎకరాకు 10వేలు కాదు..25వేల పరిహారం తక్షణం ఇవ్వాలని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి డిమాండ్ చేశారు. పెద్దాపురం మండలం, కంద్రుకోట గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన వైఎస్ షర్మిల ఏలేరు ఆధునీకరణపై వైఎస్ఆర్ కున్న చిత్తశుద్ధి బాబు,జగన్ లకు లేదని మండిపడ్డారు.వరద ముంపుకు మీరంటే మీరే కారణం అని ఇద్దరూ విమర్శలు చేసుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు.ఏలేరు రైతులను నిండా ముంచిందని, వేల ఎకరాలు నీట మునిగాయని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వాలే అని, గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వం అన్నారు. ఏలేరు మరమ్మత్తుల మీద ఎవరు దృష్టి పెట్టలేదని అసహనం వ్యక్తం చేశారు. మరమ్మత్తులు లేక రైతులు దారుణంగా నష్టపోయారన్నారు.ఒక్కో రైతు ఇప్పటి వరకు 30 వేల వరకు పెట్టుబడి నష్టపోయారని, పెట్టిన పెట్టుబడి మొత్తం వరదపాలు అయిందని పేర్కొన్నారు వైఎస్ షర్మిల. ఈ నష్టానికి ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. వైఎస్ఆర్ హయాంలో ఏలేరు ఆధునీకరణ పనులు చేపట్టారని, 135 కోట్లు కూడా విడుదల చేసి పనులు కూడా మొదలు పెట్టారని,వైఎస్ఆర్ చనిపోయాక ఏలేరు ఆధునీకరణ పై ఎవరు దృష్టి పెట్టలేదని విమర్శలు గుప్పించారు.ఇప్పుడు బాబు జగన్ తప్పిదమే అంటున్నాడు.. జగన్ బాబు తప్పిదం అంటున్నారు.. బాబు హయాంలో ఆధునీకరణ పనులు ఎందుకు చేయలేదు ? అని ప్రశ్నించారు. గత 10ఏళ్లుగా ఏలేరు ఆధునీకరణపై ఇద్దరికీ పట్టింపు లేదని తేల్చి చెప్పారు.జగన్ హయాంలో ప్రాజెక్టులను గాలికి వదిలేశారని, తట్టెడు మట్టి కూడా తియ్యలేదన్నారు. డ్యాంలు కొట్టుకు పోతున్నా జగన్ కి పట్టింపు లేదన్నారు.నిర్లక్ష్యం ఫలితం రాష్ట్ర వ్యాప్తంగా 6లక్షల ఎకరాలకు నష్టం జరిగిందన్నారు.చంద్రబాబు ఎకరాకు 10 వేల పరిహారం ఇస్తానన్నారని, అయితే 10 వేలు ఇస్తే ఏ మూలకు చాలుతుందో చెప్పాలన్నారు. కనీసం ఎకరాకు 25 వేల పరిహారం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. జగన్ హయాంలో ఎకరాకు 4 వేల పరిహారం అని మోసం చేశాడని, జగన్ చేసిన మోసం మళ్ళీ బాబు చెయ్యొద్ద న్నారు. ఎన్డీయే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో జరిగిన నష్టంపై వెంటనే పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్డీయే ప్రభుత్వానికి రాష్ట్రం అంటే చిన్న చూపని ఆరోపించారు. రైతుల నష్టంపై పర్యటనకు రావా లని, రైతులకు అండగా ఉండాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు

## సరిహద్దులో భారీ సైనికీకరణే అతిపెద్ద సమస్య - జై శంకర్



జెనీవా: చైనాతో సరిహద్దు సమస్యలు 75శాతం పరిష్కారమయ్యాయని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. అయినప్పటికీ.. సరిహద్దులో ఇరు దేశాలు భారీ స్థాయిలో సైన్యాన్ని మోహరించడమే అతిపెద్ద సమస్య అన్నారు.స్విట్జర్లాండ్ పర్యటనలో ఉన్న ఆయన, మేధోసంస్థ సెంటర్ ఫర్ సెక్యూరిటీ కౌన్సిల్ నిర్వహించిన కార్యక్రమంలో తూర్పు లద్దాఖ్ సరిహద్దు అంశంపై మాట్లాడారు. చైనాతో బంధం సంక్లిష్టమైందన్న జైశంకర్.. సరిహద్దు సమస్యల పరిష్కారానికి చర్చలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు."ఇరు దేశాల మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయి. ఇప్పటికే కొంత పురోగతి సాధించాం. ఇప్పటివరకు దాదాపు 75శాతం పరిష్కారమయ్యాయని చెప్పగలను. అయినప్పటికీ ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయి. ముఖ్యంగా ఇరు దేశాలు భారీ స్థాయిలో అక్కడ సైన్యాన్ని మోహరిం చడం అతి పెద్ద సమస్య అని చెప్పవచ్చు" అని ఎస్ జై శంకర్ పేర్కొన్నారు. సరిహద్దులో చెలరేగిన హింస ఇరు దేశాల సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపిం దన్న ఆయన.. తదనంతర ద్వైపాక్షిక సంబంధాలపైనా పడిందన్నారు.

**సంక్లిష్టమైన బంధం..**

సరిహద్దులో శాంతి, సామరస్యం నెలకొన్నప్పుడే ఇరు దేశాల సంబంధాల్లో సాధారణ పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. గతంలో చేసుకున్న అనేక ఒప్పందాల్లో ఉల్లంఘన జరగడం వల్లే 2020లో ఘర్షణకు కారణమైందన్నారు. అయితే, అందుకు గల కారణాలేంటనే విషయం ఇప్పటికీ అర్థం కాలేదన్నారు. వాస్తవాధీన రేఖ వెంట చైనా భారీ స్థాయిలో సైన్యాన్ని మోహరించడం వల్లే సైనికులను అక్కడకు తరలించాల్సి వచ్చిందని విదేశాంగ మంత్రి స్పష్టీకరించారు. ఇదిలాఉంటే, రెండు రోజుల స్విట్జర్లాండ్ పర్యటనలో ఉన్న జై శంకర్.. జెనీవాలోని మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళు లర్పించారు.

# ఎడిటోరియల్

## ఆసక్తికరమైన పోరు

జమ్మూ- కశ్మీర్‌లో తొలి విడత పోలింగ్‌కు మరొక్క వారమే మిగిలింది. హర్యానాలో నామినేషన్ల దాఖలుకు గడువు నేటితో ముగియనుంది. ఈ పరిస్థితుల్లో కశ్మీర్‌లో ప్రచారం ఊపందుకుంటుంటే, హర్యానాలో అభ్యర్థుల ఖరారు తుది అంకానికి చేరింది.కశ్మీర్‌ను అటుంచితే... కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ల మధ్య సీట్ల సర్దుబాటు విఫలమవడంతో హర్యానా ఆసక్తి రేపుతోంది. బహుముఖ పోటీ అనివార్యమయ్యేసరికి పరిస్థితి సంక్లిష్టంగా మారింది.ఆప్ ఒంటరి పోరుకు దిగడమే కాక, మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లో కలాయత్ లాంటి చోట్ల గెలిచిన ఊపుతో, సిట్టింగ్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్న స్థానాల్లో అభ్యర్థుల్ని నిలిపి, పట్టణ ప్రాంతాలకే కాక మిగతా చోట్లకూ తన ఉనికిని విస్తరించు కోవాలని సాహసిస్తోంది. వీధికెక్కి పోరాడినా, లైంగిక వేధింపుల సమస్యను పరిష్కరించని కేంద్ర సర్కార్ వైఖరితో విసిగిన రెజ్లర్లు వినేశ్ ఫోగట్, బజ్‌రంగ్ పూనియాలు కాంగ్రెస్‌లో చేరడంతో రాజకీయం మరింత వేడెక్కింది. మహిళా రెజ్లర్లపై జనంలో సానుభూతి, పాలకుల నిర్లక్ష్యంతో రైతుల ఆగ్రహం, జాట్లు సహా వివిధ వర్గాల్లో అసంతృప్తి మధ్య అధికార బీజేపీ ఎదురీదుతోంది.మొత్తం 90 స్థానాలకు గాను కాషాయపార్టీ ఇప్పటికే 87 స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించింది. మిగతా 3 స్థానాలను హర్యానా లోక్‌హిత్ పార్టీ (హెచ్ఎల్పీ) లాంటి చిరు మిత్రపక్షాల కోసం అట్టి పెట్టింది. అభ్యర్థుల ప్రకటనపై పార్టీలో తీవ్ర అసంతృప్తి చెలరేగింది. తొలి విడత అభ్యర్థుల జాబితా ప్రకటనతోనే అసంతృప్తి జ్వాలలు రగిలినా, రెండో విడత జాబితా కూడా ప్రకటించేసరికి అది మరింత పైకి ఎగసింది. పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకూ, మంత్రులకూ, మాజీ మంత్రులకూ టికెట్లు నిరాకరించేసరికి సమస్య పెద్దదైంది.పార్టీ రాష్ట్ర శాఖ ఆఫీస్ బేరర్ల మొదలు పలువురు సీనియర్ నాయకులు రాజీనామా చేయడం గమనార్హం. బీజేపీ హర్యానా శాఖ వైస్ ప్రెసిడెంటైన మాజీ డిప్యూటీ స్పీకర్, అలాగే రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి, కొందరు మంత్రులు, మాజీ మంత్రులు సైతం అసెంబ్లీ టికెట్ దక్కలేదని కినుక వహించి, పార్టీని వీడారంటే పరిస్థితిని అర్థం చేసు కోవచ్చు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అసలైన కార్యకర్తల్ని నిర్లక్ష్యం చేసి, పనిచేయనివారికీ, అసలు ఆ నియోజకవర్గ పౌరులే కానివారికీ సీట్లు కేటాయిస్తోందని సొంత పార్టీ వారే ఆరోపిస్తున్నారు.నిజానికి ఇతర వెనుకబడిన కులాలకు (ఓబీసీ) చెందిన నయబ్ సైనీని కొంతకాలం క్రితం సీఎంను చేశాక హర్యానాలో పార్టీ గ్రాఫ్ కొంత పెరిగింది. ఇప్పుడూ సైనీనే సీఎం అభ్యర్థిగా చూపుతూ బీజేపీ ఎన్నికలకు వెళుతోంది. అయితే, ఆచరణలో మాత్రం ఆయన ప్రమేయం పెద్దగా లేకుండానే బీజేపీ టికెట్ల కేటాయింపు ప్రక్రియ జరిగిపోయిందని చెబుతున్నారు. ఏళ్ళ తరబడిగా పార్టీ కోసం పనిచేస్తున్నవారిని కాదని కొత్తవారికి, ఇతర పార్టీల నుంచి ఫిరాయించి వచ్చిన వారికీ బీజేపీ పట్టం కట్టడం సైతం రేపు ఎన్నికల్లో పార్టీని కొంత దెబ్బ తీయవచ్చు.దానికి తోడు పార్టీలో అంతర్గత విభేదాలు, ఆశావహ సీఎం అభ్యర్థుల తాకిడి ఉండనే ఉన్నాయి. పదేళ్ళుగా అధికారంలో కొనసాగాక బీజేపీకి ఇలాంటి పరిస్థితి ఎదురుకావడం చిత్రమే. ఈసారి ఎన్నికల్లోనూ గెలిచి, వరు సగా మూడోసారి గద్దెనెక్కాలని చూస్తున్న కాషాయపార్టీకి ఇప్పుడది సులభం కాకపోవచ్చు. కాంగ్రెస్ పుంజుకున్నట్టు కనిపిస్తోంది. పైగా ఎన్నికలంటే ఎక్కడైనా అధికార పక్షం పట్ల వ్యతిరేకత సహజం. బీజేపీలోని వర్గవిభేదాలు, రైతులు - జాట్ల లాంటి వర్గాలతో సహా గ్రామీణ ప్రాంతాల్లో దాని పట్ల అసంతృప్తి కనిపిస్తున్నాయి. ఇవన్నీ కలసి అక్టోబర్ 8న పోలింగ్‌లో విపక్షానికి అనుకూలించవచ్చు.లోక్‌సభ ఎన్నికల ఫలితాల సరళి, ప్రాథమిక ఒపీనియన్ పోల్స్‌ను బట్టి చూస్తే, కాంగ్రెస్‌కు కొంత అనుకూలత కనిపిస్తోంది. కానీ, అంతర్గత విభేదాలు ఆ పార్టీనీ పీడిస్తున్నాయి. స్వతంత్రు లుగా బరిలోకి దిగే అసమ్మతులతో అన్ని పార్టీలకూ చిక్కే. మరోవక్క ఎన్నికలిప్పుడు బీజేపీ,కాంగ్రెస్, ఆప్‌ల మధ్య త్రిముఖ పోటీ కావడంతో అధికారపక్ష వ్యతిరేక ఓటు ఏ మేరకు చీలుతుంది, అది బీజేపీకి ఎంత మేర లాభిస్తుంది అన్నది ఆసక్తికరం. గతంలోకి వెళితే ≤2019 ఎన్నికల్లో హర్యా నాలో హంగ్ అసెంబ్లీ ఏర్పడింది. అంతకు పదేళ్ళ ముందూ అలాగే జరిగింది.అలాంటి పరిస్థితుల్లో చిన్న పార్టీల వారు, స్వతంత్రులు కీలకమవుతారు. ఈ 'ఇతరులు' పాతికేళ్ళ క్రితం 30 శాతం ఓట్లు సాధిస్తే, క్రితంసారి అది 18 శాతానికి పడిపోయింది. అయితేనేం, ప్రతిసారీ వారు 8 నుంచి 16 సీట్ల మధ్య గెలుస్తున్నారని మర్చిపోలేం. 2009లో కాంగ్రెస్ స్వతంత్రులు, చిన్న పార్టీల మద్దతుతోనే గద్దెనెక్కింది. 2019లో బీజేపీ సైతం జననాయక్ జనతా పార్టీ (జేజేపీ)తో ఎన్నికల అనంతర పొత్తుతోనే అధికారం చేపట్టింది. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో 'ఇతరుల'కు 8 శాతం ఓట్లే వచ్చినా, స్థానిక అంశాలు ప్రధానమయ్యే అసెంబ్లీ ఎన్నికల్లో వారి పాత్ర గణనీయమవుతుంది.కాకపోతే, స్థానికమైన జేజేపీ గ్రామీణ ప్రాంతాల్లోని తన పట్టును నిలుపుకోలేకపోతోందనీ, సాంప్ర దాయిక రైతు ఓటర్లున్న ఇండియన్ నేషనల్ లోక్‌దళ్ (ఐఎన్ఎల్డీ) బలం ప్రస్తుతం కొద్ది స్థానాలకే పరిమితమనీ విశ్లేషకులు చెబుతున్నారు. అదే సమయంలో పెరుగుతున్న నిరుద్యోగం, లోపించిన పారిశ్రామికీకరణ, వివాదాస్పద అగ్నిపథ్ పథకం లాంటి అంశాలు బీజేపీని వెనక్కి లాగుతున్నాయి.హర్యానా జనాభా 20 శాతం దళితులే. తాజా లోక్‌సభ ఎన్నికల్లో వారిలో 68 శాతం మంది, అలాగే సగానికి పైగా ఓబీసీలు 'ఇండియా' కూటమికి మద్దతునిచ్చినట్టు విశ్లేషణ. ఇప్పుడూ అదే ధోరణి కొనసాగి, జాట్లు సహా ఇతర చిరకాల సమర్థక వర్గాల నుంచి విపక్షానికే మద్దతుంటే... అధికార పక్షా నికి చిక్కులు తప్పకపోవచ్చు. నిరుడు కర్ణాటక లానే ఇప్పుడు హర్యానాలో బీజేపీకి శృంగభంగం జరగవచ్చు. అక్టోబర్ 5న జరగనున్న ఎన్నికలు బీజేపీ ప్రతిష్ఠకు పెనుసవాలుగా మారింది అందుకే!

## మాదకద్రవ్యాల నిర్మూలనకై యువత ఉద్యమించాలి: వైస్ ఛాన్సలర్ విశ్వనాధ్ కుమార్



(చెన్నూరు,) రాయల్ జర్నలిజం,సెప్టెంబర్12 : మాదకద్రవ్యాలు ,డ్రగ్స్ మత్తుపదార్థాల నిర్మూలనకై యువత ఉద్యమంగా తీసుకొని అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ విశ్వనాధ్ కుమార్ అన్నారు.జిల్లా స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల నిర్మూలన పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి, డాక్టర్ వైయస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనాన్స్ యూనివర్సిటీలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ విశ్వనాథ్ కుమార్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడడం వల్ల యువత తప్పుదారులు పడుతున్నారని, మత్తు పదార్థాలకు అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువును నిర్లక్ష్యం చేస్తూ విద్యను కోల్పోతున్నారని. విద్యార్థులు, యువకులుఇటువంటి డ్రగ్సు, మత్తు, మాదకద్రవ్యాలకు అలవాటు పడి ఆనరోగ్యపరమైన సమస్యలకు లోనుఅవుతునారని అన్నారు. మరో అతిథిగా విచ్చేసినటువంటి డాక్టర్ నూరి పారి మాట్లాడుతూ ముఖ్యంగా చదువుకుంటున్న యువత మాదకద్రవ్యాల గురించి అవగాహన పొంది తమ చుట్టూ ఉన్న ప్రజలకి అవగాహన కల్పించే విధంగా ముందుకెళ్లాలని అలా ప్రతి ఒక్కరూ దాన్ని బాధ్యతగా తీసుకున్నట్లయితే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి మరో అతిథిగా విచ్చేసిన సైక్యారిటిష్ డాక్టర్ షాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ యువత ఈ దేశానికి వెన్నుముక లాంటి వాళ్ళు అలాంటి యువత సరైన అవగాహన లేక మాదక ద్రవ్యాలకు లోనవుతున్నారని ఈ మధ్యకాలంలో యువత మాటక ద్రవ్యాలకి ఆకర్షణ అవుతున్నారని కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని జీవనాన్ని కొనసాగించాలని యువతకు పిలుపునిచ్చారు. జే.బి.వి.ఎస్ ధి ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ డ్రగ్స్ పైన మొదటిగా యువత అవగాహన పొందితే వాళ్లు వారి చుట్టూ ఉన్న పదిమందిని మార్చగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రేమ్, యూనివర్సిటీ సిబ్బంది, సంస్థ సభ్యులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లైన ఆయేషా, సిరి చందన ప్రవళిక, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం100 రోజులు పరిపాలనపై ఘనంగా వేడుకలు



(సిద్దవటం)రాయల్ జర్నలిజం సెప్టెంబర్12: సిద్ధవటం మండలం భాకరాపేట తెలుగుదేశం పార్టీ నేత చెంచయ్య నాయుడు స్వగృహములో గురువారం కూటమి ప్రభుత్వం100 రోజుల పరిపాలనపై భారీగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఉపాధ్యక్షులు వుత్త రామచంద్రయ్య,కార్యదర్శి నాగ ముని రెడ్డి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కమిటీ సభ్యులు మల్లు వెంకటసుబ్బారెడ్డి అసెంబ్లీ కార్యదర్శి రామ్మోహన్ నాయుడు బీసీ సెల్ కార్యదర్శి రాజశేఖర్ యాదవ్ మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి జ్యోతి బీసీ నేత బ్రహ్మయ్య గంగా నంద రెడ్డి పార్ల శ్రీనివాసులు ఏ ఓబులేసు డి శివ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడ్డాక కక్ష సాధింపు ధోరణిలో ప్రజా దర్బార్ భవనాన్ని జెసిబి యంత్రాలతో ప్రజాధనం వృధా అయ్యేవిధంగా కూల్చి వేసిన ఘనత వైకాపాకే దక్కుతుందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి అభివృద్ధి పై దూసుకెళ్లిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని కక్ష సాధింపు ధోరణి మా ప్రభుత్వంలో లేదని వైకాపా ప్రభుత్వంలో అధికారం ఉంది కదా అని మా పార్టీ కార్యకర్తలపై ఎన్నో తప్పుడు కేసులు పెట్టారని తెలియజేశారు మా వంద రోజుల పరిపాలనలో వైకాపా నాయకులపై ఎటువంటి కేసులు కూడా పెట్టలేదని తెలియజేశారు రాబోయే రోజుల్లో కూటమి పార్టీ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని అన్నారు

## జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు

(కడప )రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 12: కడప నగర శివార్లలోని జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని గురువారం జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ తనిఖీ చేశారు. శిక్షణా కేంద్రంలో పోలీస్ సిబ్బందికి ఎలాంటి కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారో, సిబ్బందికి శిక్షణ ఇచ్చే ఫ్యాకల్టీ వివరాలు డి.టి.సి ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ ల్యాబ్, ప్రిన్సిపాల్ కార్యాలయం, పెరేడ్ గ్రౌండ్, జిమ్, తరగతి గదులను





పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఎస్.పి శ్రీ వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ సూచించారు. భవిష్యత్తులో మరింత మెరుగైన విధంగా శిక్షణ కార్యక్రమాలు, భోజన, వసతి ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డి.టి.సి సి.ఐ వినయ్ కుమార్ రెడ్డి, ఎస్.ఐ మరియన్న, సిబ్బంది ఉన్నారు.


## రాజంపేట ఆర్ అండ్ బి బంగ్లా అంబేద్కర్ విగ్రహం వద్ద పులపుత్తూరు గ్రామ దళితుల నిరసన



(రాజంపేట) రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 12: తమపై గణేష్ నిమజ్జనం సందర్భంగా వైసీపీకి చెందిన అగ్రవర్ణాల వారు దాడి చేసారని వారిని ఇంతవరకు చర్యలు తీసుకోలేదని ఆరోపణ.తాను 2014 నుంచి టీడీపీకి పనిచేస్తున్నానని పార్టీ క్రియాశీలక సభ్యత కార్డు చూపిన బాధితుడు కుంభ గిరి వెంకట సుబ్బయ్య.మాపై వైసీపీ వారిగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు.పోలీసులు మాకు న్యాయం చేయలేదు.దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి.గ్రామంలో మాకు ప్రాణభయం ఉంది రక్షణ కల్పించాలి.బాధితులు తీసుకోకపోతే కుటుంబముతో కలిసి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరిక.న్యాయం చేయలని బాధిత దళితులు అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలు.

## నృత్యాలు, డప్పు వాయిద్యాల మధ్య వైభవోపేతంగ పెన్నమ్మ చెంతకు బయలుదేరిన గణనాథుడు

- కుప్పాల కుటుంబీకులు లడ్డు వేలంపాటలో 70 వేల రూపాయలకు దక్కించుకున్న వైనం
- చెరుకు గడ్డలు వేలంపాటలో 15 వేలకు కుప్పాల కే చెందిన వైనం
- గణనాథుడి గ్రామోత్సవంలో జనసేన జెండాలు రెపరెప లాడిన వైనం



(సిద్ధవటం) రాయల్ జర్నలిజం సెప్టెంబర్12: సిద్ధవటం మండలం బొగ్గుడి వారి పల్లె గ్రామపంచాయతీ పాలకొండ్రాయిని పల్లెలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా పూజలు అందుకున్న గణనాథుడు గురువారం నృత్యాలు డప్పు వాయిద్యాల మధ్య వైభవోపేతంగా పెన్నమ్మ చెంతకు నిమజ్జనానికి బయలుదేరారు గ్రామంలో నిర్వహించిన లడ్డు వేలం పాటలో కుప్పాల కుటుంబీకులు నాగార్జున 70 వేల రూపాయలకు దక్కించుకున్నారు స్వామివారి సేవలో ఉన్న చెరుకు గడ్డలు వేలంపాటలో కుప్పాల రామయ్య దక్కించుకున్నారు ఈ సందర్భంగా ఆ ప్రాంత మహిళలు మాట్లాడుతూ వినాయక వేడుకల్లో భాగంగా గ్రామంలో అందరూ కలిసిమెలిసి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించామని అన్నారు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సిద్ధాంతాల మేరకు లడ్డు వేలంపాట దక్కించుకున్న కూడా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి,13 కేజీల లడ్డు ప్రసాదం పంపిణీ చేశామని మా ఉపముఖ్యమంత్రి కి అన్ని విధాలుగా గణనాథుడి ఆశీర్వాదం ఉండాలని జనసేన పార్టీ సిద్ధాంతాలతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు మా గ్రామంలో కుప్పాల కుటుంబీకులు ఏ కార్యక్రమం జరిగినా కూడా ముందు ఉంటామని ఆయన అన్నారు రాష్ట్రంలో ఉన్న కూటమి పార్టీకి సకల దేవతల అనుగ్రహం ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలి



(మైదుకూరు) రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 12: మైదుకూరు మండలంలోని నంద్యాలంపేట గ్రామంలో 11.21 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనది. ఈ భూమిలో అక్రమ నిర్మాణాలను అడ్డుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బద్వేలు ఆర్డీవోకు బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మచ్చయ్య గారి నాగ మల్లేష్, రాష్ట్ర నాయకులు విజయ్ గోపాల్, సభ్యులు హరి లు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాగ మల్లేష్ మాట్లాడుతూ ఈ విషయంపై గతంలో జిల్లా కలెక్టర్ కూడా ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఇప్పుడు బద్వేల్ ఆర్డీవో కలిసి ఫిర్యాదు చేశామన్నారు. మైదుకూరు మండలం నంద్యాల పేట గ్రామం స.నెం.834/3 లో 11.21 ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్రమంగా చర్చి, గృహలు నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఆర్.సి.యం బిషప్ గాలి బాలిరెడ్డి, ఫాదర్ లు సంబటూరు సురేష్, రవిచంద్ర, రాజా లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూమిని కాపాడాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వెంకటసుబ్బయ్య




రామసముద్రం. సెప్టెంబర్ 12 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల నూతన ఎస్సైగా సి వెంకటసుబ్బయ్య గురువారం బాధ్యతల స్వీకరించారు. ఎస్ఐ మాట్లాడుతూ రామసముద్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అక్రమ మద్యము, ఇసుక,జూదం,పై ప్రత్యేక దృష్టి సాధించామని తెలిపారు. నూతన ఎస్ఐకి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. బ్రతక పూజ కార్యక్రమాలు నిర్వహించి బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ చంద్రశేఖర్ వాయల్పాడు కి బదిలీపై వెళ్లారు.

## కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం కార్మిక వర్గానికి తీరని లోటు

### కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం

### సిపిఐ నియోజవర్గ కార్యదర్శి కె మురళి



రాయల్ జర్నలిజం కురబలకోట (మదనపల్లి):-మార్క్సిస్టు మేధావి సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం పట్ల సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి నుండి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తుంది. సిపిఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కే మురళి మాట్లాడుతూ 1952 ఆగస్టు12 తేది జన్మించి తన విద్యాభ్యాసం హైదరాబాద్ లో పదవతరగతి వరకు చదివే క్రమంలో 1974 లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో చేరి వామపక్ష భావజాలంతో పనిచేస్తూ తన రాజకయ ప్రస్థానం ప్రారంభించిన ఏచూరి ,ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 1985 లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు,రాజ్యసభ సభ్యునిగా కార్మిక వర్గ ప్రయోజనాల కోసం ప్రజా బహల్యంలో,అటు చట్టసభలలో గొప్ప పోరాటాన్ని నడిపిన మార్క్సిస్టు మేధావి ఏచూరి అన్నారు. సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి పనిచేస్తూ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఢిల్లీ ఎయిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ నేడు తుదిశ్వాస విడిచారు. కామ్రేడ్ ఏచూరి మరణం కార్మివర్గానికి తీరనిలోటని అన్నారు.

## రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు సంబేపల్లి హైస్కూల్ విద్యార్థుల ఎంపిక



రాయల్ జర్నలిజం,( సంబేపల్లి ),సెప్టెంబర్ 12:రాష్ట్రస్థాయి రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలకు సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ 10వ తరగతి విద్యార్థినిలు రుక్సానా, రుక్సార్ లు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. గురువారం ఉదయం పాఠశాలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను, వీరికి శిక్షణ ఇచ్చిన జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మార్ల ఓబుల్ రెడ్డి ని ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సూచనల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహించిన జిల్లాస్థాయి రెడ్ రిబ్బన్ క్విజ్ పోటీలలో వీరు జిల్లాలో మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. వీరు ఈనెల 18వ తేదీన విజయవాడలోని కేఎల్ యూనివర్సిటీ నందు నిర్వహించే రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలలో పాల్గొంటారన్నారు.జిల్లాస్థాయిలో ప్రతిభ చూపిన వీరికి వైద్య ఆరోగ్యశాఖ వారు రూ.5000/- నగదు బహుమతిని అందించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రశేఖర్, విజయ సారధి రెడ్డి, రామయ్య, దేవ ప్రసాద్ రెడ్డి, పఠాన్ మహబూబ్ బాషా, రెడ్డి శేఖర్, సురేంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో బియ్యం బస్తాలు అందజేత



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 12: లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో కొత్తపేట రామాపురం లో నివసించే రాము అనే నిరుపేద కుటుంబానికి ఆర్థికపరిస్తితి బాగ లేదని అధ్యక్షుడు లయన్ పి.శివారెడ్డి తల్లి రమాదేవి కి తెపినవెంటనే ఆమె ఆర్థిక సహాయంతో 4 బియ్యం బస్తాలను మదనపల్లి రోడ్డు మార్గాన ఉండే సొన్పరి గ్రానెట్స్ షాప్ దగ్గర ఇవ్వడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శివా రెడ్డి తెలిపారు.అనంతరం దాత రమాదేవి మాట్లాడుతూ నా కుమారుడు లయన్ పి.శివారెడ్డి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు రకాల సేవలు చేతున్నాడని ,నా వంతుగా నేను కూడా ప్రజలకు సేవా చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు కొత్తపేట రామాపురం లో నివసించే రాము అనే నిరుపేద కుటుంబానికి నా వంతుగా 4 బియ్యం బస్తాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్,డిస్ట్రిక్ చైర్మన్ లయన్ వి.హరీష్ చంద్ర,మాజీ అధ్యక్షుడు మట్లి సర్పంచ్ లయన్ యస్ నాగార్జున ఆచారి,కార్యదర్శి లయన్ షేక్.ఇందాద్ అహమ్మద్,లయన్ రంగారెడ్డి,లయన్ పవన్ కుమార్ నాయుడు,లయన్ రాం పరమేష్ నిశాద్, నిందిని ట్రావెల్స్ వినోద్ కుమార్ నాయక్, సొన్పరి గ్రానేట్స్ షాపు సిబ్బంది పాల్గొన్నారు.


## న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెడదాం

### మెజిస్ట్రేట్ శారద బదిలీ సమావేశంలో జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి



రాయల్ జర్నలిజం (రాయచోటి )సెప్టెంబర్ 12: ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయవ్యవస్థకు ఉన్నతమైన స్థానం ఉన్నదని ఆ గౌరవాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత న్యాయవాదుల పైన న్యాయమూర్తుల పైన ఉన్నదని రాయచోటి ఐదవ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి అన్నారు. రాయచోటి అడిషనల్ ఎడిషన్ జుడిషియల్ మే స్టేట్ డాక్టర్ శారద రాయచోటి నుండి వైజాగ్ కు బదిలీ అయిన సందర్భంగా వీడ్కోలు సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ వద్దన్న ఏర్పడిన చట్టాలను అమలు చేయడంలో ఏ వ్యవస్థ విఫలమైనప్పటికీ న్యాయవ్యవస్థ ముందుకు వచ్చి సదర వ్యవస్థను గాడిలో పెట్టడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందని అన్నారు ఇతర వ్యవస్థలు చేస్తున్న తప్పులను సరిదిద్దే స్థానంలో న్యాయ వ్యవస్థ ఉన్నదని అందుకే న్యాయవ్యవస్థకు మన రాజ్యాంగం ఉన్నత స్థానం కల్పించిందని అన్నారు దేశంలోని ఇతర వ్యవస్థలన్నీ కూడా ప్రజలకు చట్టబద్ధ పాలన అందించడంలో విఫలమవుతున్న తరుణంలో న్యాయవ్యవస్థ న్యాయవ్యవస్థ గౌరవాన్ని పెంచి మరింతగా ప్రజాస్వామ్య హక్కులను రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడే బాధ్యతను న్యాయవ్యవస్థ తీసుకోవాల్సిన అవసరం కూడా ఉందని ముఖ్యంగా న్యాయవాదులు రాజ్యాంగాన్ని న్యాయవ్యవస్థను కాపాడే బాధ్యతను తీసుకోవాలని ఆయన సూచించారు అనంతరం రాయచోటి నుండి వైజాగ్ కు బదిలీ అయిన అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ డాక్టర్ శారద మాట్లాడుతూ రాయచోటి న్యాయవాదులు తనకు బాగా సహకరించినందుకు అందరికీ కూడా ధన్యవాదాలు తెలిపారు శారద గారితో ఏర్పడిన అనుబంధం మరువలేనిదని సీనియర్ సివిల్ జడ్జి ప్రసన్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ అసిఫా సుల్తానా కొనియాడారు ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ ప్రభాకర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పి రెడ్డయ్య సహాయ కార్యదర్శి డి నాగ ముని ట్రెజరర్ సిద్దయ్య 60 మంది న్యాయవాదులు పాల్గొని మాట్లాడారు.

## వరద బాధితులకు 3,00,000.రూపాయలు విరాళం గా ఇచ్చిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎం డి ముస్తాక్ హుస్సేన్



రాయల్ జర్నలిజం అమరావతి,సెప్టెంబర్,12: విజయవాడలో ఆకస్మిక వరదల వల్ల సంభవించిన నష్టం పూడ్చలేనిదని, ఈ తరుణంలో ప్రకృతి వైపరీత్య బాధిత ప్రజలను ఆదుకోని వారి పునరావాసం కోసం బాసటగా నిలిచేందుకు అన్నమయ్య జిల్లా రాయచోటి కి చెందిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎం డి, ముస్తాక్ హుస్సేన్ తమ ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేశారు. సంబంధిత చెక్ ను సచివాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కి అందజేశారు .

## ఈనెల 17న అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు నలుపురుగుల మాత్రలు పంపిణీ




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) సెప్టెంబర్ 12 : నులి పురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమం ఈనెల 17వ తేదీన జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. నులి పురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమంపై గురువారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు నలుపురుగుల మాత్రలు పంపిణీ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రధానంగా చేతులు శుభ్రపరచుకోవడంపై చిన్నారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే విధిగా మాత్రలు వేసుకోవాల్సి ఉందన్నారు. వారిని ఆరోగ్యంగా ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. అంగన్వాడి కేంద్రాలలో 62,729 మంది ప్రీస్కూల్ విద్యార్థులు ఉన్నారని తప్పనిసరిగా మాత్రలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఈ కార్యక్రమం జరిగేలా అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏ ఎన్ ఎం లు, ఆశా కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. 17వ తేదీన నాటికి లక్ష్యం మేరకు మాత్రలు పంపిణీ జరగాలన్నారు. మిగిలిన వారిని గుర్తించి ఈనెల 25వ తేదీన అందించాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై నిర్లిప్తత ఉండరాదని ఆయన పలు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా వెంకటేశ్వర్లు, డీఈవో నారాయణ, ఆర్ ఐ ఓ ఎర్రయ్య, మండల, క్షేత్రస్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- అన్నమయ్య జిల్లా ప్రజానీకం విన్నపం
- నిబంధనలు తుంగలో తొక్కి అధిక మోతాదులో ప్లాస్టిక్ వినియోగం
- చైనా నుంచి దిగుమతి చేసుకున్న కెమికల్స్ వినియోగం
- ఫుడ్ ప్రాసెసింగ్ అధికారులు చెకింగ్ వస్తున్న సమయంలో మూకుమ్మడిగా దుకాణాలు బంద్



రాయల్ జర్నలిజం (,రాయచోటి,) సెప్టెంబర్12:వాటర్ ప్లాంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అన్నమయ్య జిల్లా ప్రజానీకం తెలియచేశారు.జిల్లాలోని రాయచోటి పట్టణం మున్సిపాలిటీ పరిధిలోని వాటర్ ప్లాంట్లు ప్యాకెట్ నాణ్యత లేకుండా ఉప్పునీటిలో కలపకూడని పౌడర్లు,కెమికల్స్ మరియు టేస్టీ సుగర్స్ కలుపుతూ ప్రజలకు సరఫరా చేస్తూ రాయచోటిలో లో ఉన్న ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్న వాటర్ ప్లాంట్ యాజమాన్యంపై తక్షణం మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలి.ఎంత క్వాలిటీ ఉంది, ఎంత సరిపడా ప్యూరిఫైయర్ చేస్తున్నారు ఎంతవరకు వీరికి పర్మిషన్ ఉంది అనే విషయాలన్నింటిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో అనేకసార్లు కంప్లైంట్ ఇచ్చిన వీళ్ళ మామూళ్లు వీళ్ళకి ముట్టడంతో మున్సిపల్ కమిషనర్ స్పందించకపోవడం గమనార్హం. సిబ్బంది కూడాఅటువైపు కన్నెత్తి చూడకపోవడం విశేషం. చర్యలు తీసుకోలేనిపక్షంలో సోమవారం జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు.

## శభాష్....జయచంద్ర రెడ్డి

- వరద బాధితులకు అండగా నిలిచిన తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జి
- చంద్రబాబును కలిసి రూ.15 లక్షల చెక్కు అందజేత
- అలాగే సేకరించిన మరో రూ. 6.45 లక్షల చెక్కులు అందించిన వైనం



రాయల్ జర్నలిజం (ములకలచెరువు) ఆగస్టు 12: తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మరోసారి తన మంచి మనసును చాటుకున్నారు. విజయవాడ వరదల కారణంగా సర్వం కోల్పోయిన బాధితులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా గురువారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసిన తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, ఆయన సతీమణి కల్పనా రెడ్డిలు తమ వంతు సహాయంగా రూ. 15 లక్షలు చెక్కును జిల్లా మంత్రి రాంప్రసాద్ రెడ్డి తో కలిసి అందజేశారు. అలాగే వరద బాధితుల కోసం తంబళ్లపల్లి నియోజకవర్గంలోని విద్యా సంస్థల నుంచి సేకరించిన రూ.6.45 లక్షల చెక్కులను కూడా చంద్రబాబుకు అందజేశారు. ఇందులో అంగళ్లు విశ్వం విద్యాసంస్థల అధినేత ప్రభాకర్ రెడ్డి రూ.5 లక్షలు, ములకలచెరువు చెందిన ఈ శారద విద్యా మందిర్ కరస్పాండెంట్ శ్రీవాణి సనత్ కుమార్ లు రూ.55వేలు, సరస్వతి ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ రామదాసు రూ.50 వెలు, ఆక్స్ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ సిద్ధారెడ్డి రూ. 20వేలు, ఎస్వీవీబీ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు రెడ్డి రూ. 15 వేలు, చౌడ సముద్రంకు చెందిన వెంకట్ రెడ్డి రూ. 5 వేలు సేకరించిన చెక్కులను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశారు. కష్ట కాలంలో విజయవాడ వరద బాధితులకు తనవంతు సహాయం అందించి, అలాగే విద్యాసంస్థల నుంచి విరాళాలు సేకరించి అందజేసిన తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్చార్జి జయ చంద్రారెడ్డి ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు.

## చెత్త నుంచి సంపద సృష్టించే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) సెప్టెంబర్ 12 : స్వచ్ఛ భారత్ దివాస్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కొరకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఏపీ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర రాజధాని నుంచి గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు. స్వభావ్ స్వచ్ఛత, సంస్కార్ స్వచ్ఛత అనే నినాదంతో కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి తెలిపారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ ఒకటో తేదీ వరకు చేపట్టే కార్యక్రమాల వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి పంపాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ విస్తృతమైన ప్రచారం చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో పారిశుధ్య కార్యక్రమాలు వేగంగా నిర్వహించాలన్నారు. పారిశుధ్య కార్మికులకు అవసరమైన సామాగ్రి కొనుగోలు చేసుకోవాలని సూచించారు. చెత్త నుంచి సంపద సృష్టించే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మురికి కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, చెత్త నిల్వ లేకుండా చూడాలన్నారు. బాగా పని చేస్తున్న కార్మికులను గుర్తించి అక్టోబర్ రెండో తేదీన అవార్డులు ప్రదానం చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ దివాస్ లో భాగంగా స్వచ్ఛత మైన్ జన్ భాగీదారి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్యాయత్నం



రామసముద్రం.సెప్టెంబర్ 12 రాయల్ చార్నలిజం. రామసముద్రం మండలం చెంబకూరు గ్రామం దిన్ని మీద హరిజనవాడలో నివాసం ఉంటున్న ఎం. అరుణ (25) వివాహిత గురువారం కుటుంబ కలహాలతో ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి చెంబకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం 108అంబులెన్స్ సిబ్బంది మదనపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## కుష్టు వ్యాధి వ్యాప్తి నివారణ పై అవగాహన పెంచుకోవాలి : డి పి ఎం ఓ



(రామసముద్రం)సెప్టెంబర్12 రాయల్ జర్నలిజం: మండలంలోని పెద్దకురప్పల్లె గ్రామపంచాయతీ తిరుమలరెడ్డి పల్లి ప్రభుత్వ పాఠశాలలో మరియు గ్రామంలో కుష్ఠ వ్యాధి వ్యాప్తి,నివారణకు తీసుకో వాల్సిన జాగ్రత్తలపై డి ఎం పి ఓ శ్రీనివాసులు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధి లక్షణాలతో బాధపడుతున్న వారు నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలన్నారు.మెరుగైన వైద్యం తీసుకుంటే వ్యాధి తొందరగా నయం అవుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ఉమాదేవి,ఏఎన్ఎంగీతారాణి,లు ఆశ వర్కర్లు లక్ష్మిదేవి భానుప్రియ, గౌతమి పాల్గొన్నారు.

## వెలుగు సర్వసభ్య సమావేశం గ్రామ సమైక్య కార్యక్రమం



(రామసముద్రం).సెప్టెంబర్ 12 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల కేంద్రంలో వెలుగు కార్యాలయం నందు ఏపీఎం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వెలుగు సర్వసభ్య సమావేశం గ్రామ సమైక్య కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘమిత్రాలు డ్వాక్రా మహిళలు పొదుపు సంఘాల లీటర్లు పాల్గొన్నారు. వారికి వివిధ అంశాల పైన అవగాహన కల్పించారు. పొదుపు సంఘాల ఖాతాలో నుంచి డబ్బులు ఎలా తీసుకొని ఎలాంటి సమస్యలు లేకుండా ఎలా సులభమైన రీతిలో చెల్లించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం సుబ్రహ్మణ్యం, సీసీ కృష్ణప్ప, డ్వాక్రా మహిళలు దగ్గరలో పాల్గొన్నారు.

## నాల్గవ సారి గౌరవ డాక్టరేట్ అందుకోబోతున్న బ్లడ్ మోటివేటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 12: అన్నమయ్య జిల్లా రాయచోటి టౌన్ నాయబ్ సాబ్ వీధి కి చెందిన సయ్యద్ అల్లాఉద్దీన్ కుమారుడు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ తానే స్వయంగా స్వచ్ఛందముగా 50 సార్లు రక్తదానము చేసి పట్టణంలో రక్తదానము మీద అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తూ మరియు యువకులను రక్తము మీద మోటివేట్ చేసి భారీ ఎత్తున 38000 వేల మందికి పైగా రక్తదానాలు చేపించటం జరిగింది రక్తదానము సేవా కార్యక్రమాలే కాకుండా అన్నదానం మెడికల్ క్యాంప్స్ ఐ కాంప్స్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న వారికి స్వచ్ఛందముగా 29 రాష్ట్రాల్లో నిస్వార్ధంగా సేవలు చేస్తున్నా వారికి తెలంగాణ రాష్ట్రము రాజధాని హైదరాబాద్, నందు సెప్టెంబర్ 29 వ తేదీన, ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్శిటీ,ఆసియన్ ఇంట్వర్నేషనల్ కల్చరల్ యూనివర్శిటీ వారు .సామాజిక సేవల్లో డాక్టరేట్, యువత అభివృద్ధి, రక్తదానం మరియు రక్త నిర్వాహకుడు. ప్రధానము చేయనున్నారు ఈ సందర్భంగా బ్లడ్ మోటి వేటర్ సయ్యద్ మైనుద్దీన్ మాట్లాడుతూ ఈ గౌరవ డాక్టరేట్ రావడనికి ఇంత చురుగ్గా చేస్తున్న సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రోత్సాహకలు మా తల్లిదండ్రులు కు మరియు నేను పిలవగానే వెను వెంటనే స్వచ్ఛంద ముగా ముందుకు వచ్చి రక్త దానుము చేస్తున్న ప్రతి వక్క రక్తదాత కి అంకితం అని అన్నారు.

## గణనాథ వెళ్లి రావయ్యా

### అంగరంగ వైభవంగా కర్నాల వీధి వినాయకుడి నిమర్జనం కార్యక్రమం

### రంగుల చల్లుతూ యువకుల డాన్సులు చేస్తూ ఆడుతూ పాడుతూ యువకుల హంగామా



(రామసముద్రం) సెప్టెంబర్ 12 రాయల్ జర్నలిజం: రామ సముద్రం మండల కేంద్రంలోని కర్నాల వీధిలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ఆరు రోజులు పూజలు అందుకున్న గణనాథుని గురువారం నిమర్జన కార్యక్రమం నిర్వహించారు. ప్రతిరోజు స్వామివారికి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించి స్వామివారిని రామసముద్రం పురవీధులలో ఊరేగించి భారీ ఎత్తున బళ్లారి డ్రమ్స్ డప్పు వాయిద్యాలతో యువకులు రంగుల చల్లుకుంటూ ఆడుతూ పాడుతూ నిమర్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు ఇంటింటి కర్పూర హారతులతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రజలు భక్తుల పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# హౌసింగ్‌లో అంతా అవినీతే



- గృహ నిర్మాణ సామాగ్రి దారి మళ్లింపు
- ప్రభుత్వాలు మారిన చర్యలు శూన్యం.
- ఒక్క ప్రమోషన్ కు 5 నుంచి 10 లక్షలు.
- అవినీతి ఆరోపణలు ఉన్నవారికి ప్రమోషన్ ఇస్తే ఖజానా ఖాళీ కాయం.
- అవినీతిపై స్పందించని ఉన్నతాధికారులు .
- దొంగలించిన సిమెంటు కడ్డీలు రికవరీ చేయకపోవడం అంతర్యం ఏమిటి...?
- ప్లాట్లు ఇప్పిస్తామంటూ భారీ వసూళ్లు.
- మిస్టరీ గానే మిగిలిపోయిన వ్యవహారం.

రాయల్ జర్నలిజం(,సంబేపల్లి,)సెప్టెంబర్ 12:-ఇల్లు కాదు ఊర్లో నిర్మిస్తామంటూ ఊదరగొట్టిన గత ప్రభుత్వం ఇల్లు కట్టకపోగా చివరికి అవినీతిలో కురుకు పోయేటట్టు చేశారు. జగనన్న కాలనీలో ఇంటిగుట్టు వీధిరట్టు కాబోతుంది. అక్రమార్కులపై వేటు వేయాల్సిన తరుణం ఆసన్నమైంది. గతప్రభుత్వ హయాంలో ఎన్నో అక్రమాలు క్రమంగా వెలుగులోకి వస్తున్నాయి. అన్నమయ్య జిల్లాలో 78,000 పైచిలుకు ఇల్లులు మంజూరైనట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ అన్ని జిల్లాలలో అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి నియోజకవర్గం లో భారీ అవినీతి మరియు దందాలు సాగినట్టు పళ్ళు పత్రిక కథనాలు తెలుపుతున్నాయి .వీటిని పూడ్చుకోవడానికి అధికారుల సిబ్బంది మల్లగుల్లాలు పడుతూ ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు .రాయచోటి నియోజకవర్గం లో చేపట్టిన గృహ నిర్మాణాల్లో భారీ ఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయి. సంబేపల్లి మండలం,నారాయణరెడ్డి పల్లి , దాదాపు 7000 నివాస స్థలాల పైచిలుకు ఉన్న జగనన్న లేఔట్ లో భారీ దందాలు సాగగా.... నియోజకవర్గంలో పాత ఇళ్లకు సైతం బిల్లులు చెల్లించినట్లు వెలుగులోకి వచ్చింది. ఈ బిల్లులు చెల్లింపులు నేతలు అధికారులు సిబ్బంది చేతివాటకం క్రింది స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు భారీగా నడిచింది. ఇలా ఉండగా కొన్ని పాత ఇళ్ల సామాగ్రిని జిల్లా కేంద్రంలోని వారి సొంత నిర్మాణానికి మళ్ళించుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడ గతంలో పనిచేసిన ఏఈ దుకాణాల నుంచి మరియు లారీ అన్లోడింగ్ డబ్బులు గ్రావెల్ మాఫియా నుంచి భారీగా వసూలు చేసినట్టు అవినీతి ఆరోపణలు ఉన్నాయి. వీరు సొంత గ్రామంలో అవినీతి సొమ్ముతో భారీగా 60 ఆవులకు సరిపడేటట్లు షెడ్లు మరియు భూములు కొనుగోలు చేసినట్టు సంస్థలో కొంతమంది చర్చించుకున్నట్టు సమాచారం. అక్కడ నిర్మించిన షెడ్డు నిర్మాణం కోసం ఇక్కడి నుంచి కడ్డీలు మరియు సిమెంటు రాత్రి సమయాలలో సొంత ఊర్లకు తరలించినట్టు ఆరోపణలు మరియు ఆడియో రికార్డింగ్ లు ఉన్నాయి.మొత్తం 20 నుంచి 30% వరకు ఇల్లు కట్టకుండానే బిల్లులు చెల్లించేశారు. నారాయణరెడ్డి పల్లి జగనన్న లేఔట్ లో పనిచేసిన పరుగు సేవల సిబ్బంది (ఏఈ) భారీగా అక్రమాలకు పాల్పడినట్లు సమస్త పరంగా విజిలెన్స్ విచారణలో తేలింది. సిమెంటు కడ్డీలు లబ్ధిదారులకు ఇవ్వ కుండా హౌసింగ్ అధికారులు ఇష్టానుసారం అమ్ముకున్నారని పత్రికల్లో కథనాలు వచ్చినా జిల్లా హౌసింగ్ అధికారులు లైట్ గా తీసుకున్నారంటే వీరివెనుక బలమైన నాయకుడు హస్తము ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. జిల్లా హౌసింగ్ అధికారుల సమావేశంలో తప్పుడు నివేదికలు ఇస్తున్నారని తెలిసి గతంలో ఉన్న కలెక్టర్ గిరీష ఇన్చార్జి జిల్లా హౌసింగ్ అధికారిని పక్కనపెట్టి మిగిలిన వారితో సమాచారం తీసుకునే వారని గత ప్రభుత్వంలో హౌసింగ్ శాఖలో జరిగిన అవినీతి అక్రమాలకు పాల్పడ్డ సిబ్బందిపై ఏ రకమైన చర్యలు తీసుకోలేదని విమర్శలు బలంగానే అనిపిస్తున్నాయి.అంతేకాకుండా జిల్లాల్లో ఉన్న వర్క్ ఇన్స్పెక్టర్లు ,ఏఈలు, డిఇలు , ఈఈలు ,ఎవరూ కూడా ఆయనను హౌసింగ్ పీడీగా ఏరోజు గుర్తించలేదని వారిని అసలు లెక్కచేయరని ప్రచారం ఉంది.ఈ కాలనీలో పనిచేస్తున్న హౌసింగ్ సిబ్బంది ఇల్ల నిర్మాణాలను ఆదాయ వనరులుగా మార్చుకొని కేవలం సిమెంటు స్టీలు మరియు ఇసుక పంపిణీలో రెండు నుంచి ఐదు కోట్లు అక్రమాలు జరిగాయని అప్పట్లో ప్రచారం జరిగింది. పంపకాలలో గొడవ రావడంతో.......ఇదే విషయంపై అక్కడ పనిచేస్తున్న వర్క్ ఇన్స్పెక్టర్లు హౌసింగ్ కార్యాలయంలో ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకొని ఒకరు ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన అప్పట్లో అక్కడున్న వారిని అందర్నీ భయభ్రాంతులకు గురిచేశారు.ఈ విషయంపై విజిలెన్స్ అధికారులు జిల్లా హౌసింగ్ కార్యాలయంలో రికార్డు తనిఖీలు నిర్వహించి ఏమీ తేల్చలేకపోయారని విమర్శలు వస్తున్నాయి. కింది స్థాయి నుంచి పై స్థాయి ఆఫీసర్లను అందర్నీ బ్లాక్ మెయిల్ చేస్తున్నట్టు అధికారులు వాపోతున్నారు. బ్లాక్ మెయిల్ చేయడమే కాక మాకు గానీ ప్రమోషన్లు ఇవ్వకపోతే మీ అవినీతిని బయటపెడతామని బెదిరిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.మా ఉద్యోగాలు కనకపోతే హౌసింగ్ కార్యాలయంలో ఎవరు ఉండలేరు అని హుకుం జారీ చేశారు.

వీరి ఆగడాలకు సహకరించిన అన్యాయులకు మరియు సహ ఉద్యోగులకు పదుల సంఖ్యలో ఫ్లాట్లు కట్టబెట్టినట్టు ఆరోపణలు ఉన్నాయి. లబ్ధిదారులకు తెలియకుండానే వారు ఖాతా నుంచి సిమెంటు స్టీలు డ్రా చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి.నిర్మాణ సామాగ్రిపరంగా తేడాలు రావడంతో సర్దుబాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. విజిలెన్స్ విచారణ సమగ్రంగా పటిష్టంగా చేపట్టిన పక్షంలో భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. ఇంత వ్యవహారం జరిగినా కలెక్టర్ కూడా అటువైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. హౌసింగ్ ఎండి నుంచి అవినీతి అధికారులను సస్పెండ్ చేయాలని ఆదేశాల అందిన ఇంతవరకు చేయకపోవడం అంతర్యం ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు.ఇంటి నిర్మాణానికి లబ్ధిదారుడు ఇంటి దగ్గర నిల్వ ఉంచుకున్న ఇసుక ఇటుకలు మరియు ఎలక్ట్రికల్ మోటర్లు మాయమవుతున్నాయి.ఈ అనుమానాన్ని ప్రజలకు ఏ విధంగా నివృత్తి చేస్తారు వేచి చూడాలి. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు స్పందించి దొంగలించబడిన సిమెంటు కడ్డీలను రికవరీ చేయాలని లబ్ధిదారుల మనవి.

# సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త..

## సైబర్ నేరాలపై బాపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ మోసాలు

## సైబర్ మోసాలకు గురైనప్పుడు 1930 నెంబర్ కు కాల్ చేయండి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) సెప్టెంబర్ 12 : సైబర్ నేరాల పట్ల ప్రజలు అపరామత్తంగా ఉండాలని బాపట్ల పట్టణ సి.ఐ అహ్మద్ జానీ అన్నారు, గురువారం స్తానిక పట్టణ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు, మోసాల పట్ల ప్రజలు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, ఇప్పటికే సైబర్ మోసాల బారిన పడి ఎంతోమంది డబ్బులు పోగొట్టుకొని నష్టాల బారిన పడుతున్నారని, మనకు తెలియని లింకులను ఎవరూ ఓపెన్ చేయవద్దని సూచించారు. బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నాము డబ్బులు మీ అకౌంట్లో జమవుతాయి ఓటిపి చెప్పండి అని కాల్ చేసిన నమ్మవద్దని, ఫోన్ చేసిన వారికి ఓటీపీలు చెప్పడం లేదా ఆధార్ కార్డు నెంబర్ చెప్పడం వంటివి చెయ్యవద్దని సూచించారు. సైబర్ క్రైమ్ కేటుగాళ్లు రోజుకో రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులు కాజేస్తున్నారని, ఇంస్టాగ్రామ్ టెలిగ్రామ్ లలో వచ్చే టాస్క్ లను నమ్మవద్దన్నారు. ఫోన్లలో పెటియం, గూగుల్ పే, ఫోన్ పే వాటిలో వచ్చే కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించవద్దన్నారు, ఇంటర్నెట్ ను పరిమితికి మించి వాడకూడదని, ప్రజలు తమ వ్యక్తిగత బ్యాంక్ వివరాలు అపరిచితులతో పంచుకొనకూడాదన్నారు. ఆన్లైన్ లోన్ యాప్స్ ను నమ్మి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని, మీ విలువైన ఆధార్ కార్డు, పాన్ కార్డు లను అపరిచిత వ్యక్తులను నమ్మి అప్లోడ్ చేయవద్దని, సైబర్ మోసాలకు గురైనప్పుడు 1930 నెంబర్ కు కాల్ చేయమని సూచనలందించారు.

# వామపక్ష యోధుడు సీతారాం ఏచూరి ఇక లేరు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా అంశాలపై గళం విప్పుతూ.. ఎగువ సభలో సీతారాం ఏచూరి గుర్తింపు పొందారు. 1996లో యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం కోసం 'కామన్ మినిమమ్ ప్రోగ్రామ్' ముసాయిదాను రూపొందించడంలో మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరంతోపాటు ఏచూరి కీలకంగా వ్యవహరించారు. 2004లో యూపీఏ సంకీర్ణ ప్రభుత్వ నిర్మాణంలోనూ ముఖ్య భూమిక పోషించారు. రచయితగానూ మంచి గుర్తింపు ఉంది. 'లెఫ్ట్ హ్యాండ్ డ్రైవ్' పేరిట ఓ ఆంగ్లపత్రికకు కాలమ్స్ రాశారు. 'క్యాస్ట్ అండ్ క్లాస్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్ టుడే', 'సోషలిజం ఇన్ ఛేంజింగ్ వరల్డ్', 'మోదీ గవర్నమెంట్: న్యూ సర్జ్ ఆఫ్ కమ్యూనలిజం', 'కమ్యూనలిజం వర్సెస్ సెక్యులరిజం' వంటి పుస్తకాలు రాశారు.

# సీతారాం ఏచూరి మరణం వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు ..

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. వేంకటేశ్వర్లు



రాయల్ జర్నలిజం (రాయచోటి) సెప్టెంబర్ 12: సీతారామ్ ఏచురి మరనం వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి వెంకటేశ్వర్లు తెలిపారు గురువారం స్థానిక సిపిఎం కార్యాలయం నందు జరిగిన సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రముఖ భారతదేశ రాజకీయ నాయకుడు, కమ్యూనిస్ట్ యోధుడు. భారత కమ్యూనిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో (మార్క్సిస్ట్) పార్లమెంటరీ వర్గపు నాయకుడని విశాఖపట్నంలో జరిగిన సీపీఎం మహాసభల్లో అతను పార్టీ ఐదో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారన్నారు.అతని విద్యాభ్యాసమంతా ఢిల్లీ లోనే సాగింది. దిల్లీ ఎస్టేట్ స్కూల్లో పాఠశాల విద్య అభ్యసించాడని సీబీఎస్ఈ పరీక్షలో జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారని తెలిపారు.సెయింట్ స్టీఫెన్ కళాశాలలో బీఏ(ఆనర్స్) ఆర్థికశాస్త్రం, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ఎంఏ ఆర్థికశాస్త్రంలో పట్టా పొందారు. డిగ్రీ, పీజీ రెండింటిలోనూ ప్రథమ శ్రేణిలోనే ఉత్తీర్ణులయ్యారు. 1975లో దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అరెస్టయ్యారు. ఫలితంగా జేఎన్‌యూలో పీ.హెచ్.డీ లో చేరాడని 1974లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) లో సభ్యుడిగా ఏచూరి రాజకీయ ప్రస్థానం ప్రారంభమైందని ఆ మరుసటి ఏడాదే భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సభ్యునిగా చేరారని అత్యవసర పరిస్థితికి కొంతకాలం ముందు ఆయన అజ్ఞాతంలోకి వెళ్లారు. దేశంలో అత్యవసర పరిస్థితి ఎత్తివేసిన తర్వాత జేఎన్‌యూ విద్యార్థి నాయకునిగా సీతారాం ఏచూరి మూడుసార్లు ఎన్నికయ్యారు. 1978లో అఖిల భారత ఎస్ఎఫ్ఐ సంయుక్త కార్యదర్శిగా, ఆ తర్వాత అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగి, సీపీఎం ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1985లో భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీలో, 1988లో కేంద్ర కార్యవర్గంలో, 1999లో పొలిట్ బ్యూరోలో ఏచూరికి చోటు దక్కింది. 2005లో బెంగాల్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు.పార్లమెంటు దృష్టికి ఎన్నో ముఖ్యమైన సమస్యలను తీసుకురావటంతోపాటు వాటిపై ప్రశ్నలు సంధించిన సభ్యునిగా రాజ్యసభలో ఏచూరి గుర్తింపు పొందారు. సమస్యలను సభ దృష్టికి తేవడానికి పార్లమెంటును అడ్డుకోవడాన్ని ఏచూరి సమర్థిస్తారు. ప్రజాస్వామ్యబద్ధ పాలనలో చట్టబద్ధమైన అంశమని పేర్కొంటారు. 2015 మార్చి 3న బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఉభయసభలనుద్దేశించి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేసిన ప్రసంగానికి ధన్యావాదాలు తెలిపే తీర్మానానికి రాజ్యసభలో ఏచూరి సవరణలు ప్రతిపాదించారు. దీనిపై జరిగిన ఓటింగ్‌లో ఆయన సవరణ ప్రతిపాదన నెగ్గింది. రాజ్యసభ చరిత్రలోనే ఇలా జరగటం నాలుగోసారి. ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించింది.అమెరికా విదేశాంగ విధానాన్ని ఏచూరి తీవ్రంగా వ్యతిరేకిస్తారు. భారత గణతంత్ర వేడుకలకు బరాక్ ఒబామా ముఖ్య అతిథిగా రావటాన్ని కూడా ఆయన వ్యతిరేకించారు. ఒబామా రాకను వ్యతిరేకిస్తూ, దేశవ్యాప్తంగా వామపక్షాలన్నీ నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. ఇస్లాం ఛాందసవాదం పెరగడానికి అమెరికాయే కారణమని ఏచూరి నిందిస్తారు. పశ్చియాసియాలో అమెరికా సైనిక జోక్యం తీవ్రమైన అశాంతికి దారితీసిందని ఆరోపిస్తారు. అమెరికా సైనిక జోక్యం వల్ల ఛాందసవాదం పురుడుపోసుకుంటోందని, ఇటీవల ఇస్లామిక్ స్టేట్ సృష్టిస్తున్న మారణకాండయే నిదర్శనమంటారు. యావత్ ప్రపంచంపై అమెరికా పెత్తనపు ధోరణికి పాల్పడుతోందని ఏచూరి ఆరోపిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇంధన వనరులను దక్కించుకోవటానికే, పెత్తనం కోసం అర్రులు చాస్తోందని విమర్శిస్తారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఇంధన రవాణా, వ్యాపారాన్ని నియంత్రించాలన్నదే అమెరికా లక్ష్యమంటారు. ఇదే కారణంలోనే పాలస్తీనా ప్రజలకు వారి మాతృభూమిపై చట్టబద్ధమైన హక్కు దక్కుకుండా సైన్యం జోక్యం చేసుకుంటోదన్నది ఏచూరి ఆరోపణ.ప్రత్యార్థులు సైతం ఏచురి ని పార్లమెంట్ లో చూడాలనుకుంటారని తెలిపారు.కాబట్టి ఆయన ఉద్యమాలను ఆశయాలను ఆదర్శవంతంగా తీసుకొని ఈజిల్లా లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి పి శ్రీనివాసులు జిల్లా కమిటీ సభ్యులు ఎ. రామాంజులు రవికుమార్ చంద్రశేఖర్ రాజేశ్వరి మణి శాఖా కార్యదర్శులు హరిశర్మ ఓబులమ్మ వెంకట చలపతి వెంకట్రామిరెడ్డి బాలకృష్ణ మాధవయ్య పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమానికి తీరని లోటు



రాయల్ జర్నలిజం, రాయచోటి సెప్టెంబర్ 12: కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ(ఎం) పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మరణం భారత వామపక్ష ఉద్యమానికి తీరనిలోటని అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.దేశం ఒక ప్రజాపోరాట యోధుడిని కోల్పోయిందన్నారు.విలువలు, సిద్ధాంతాల కలబోతగా తన రాజకీయ ప్రస్థానాన్ని చివరి వరకు కొనసాగించిన సీతారం ఏచూరి ఆదర్శ ప్రాయులని,వారు చేసిన పోరాటాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆయన ఆకాంక్షించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని శ్రీకాంత్ రెడ్డి తెలియచేశారు.

# దేవగానపల్లి మంజునాథ్ కు ప్రశంస పత్రిక అందజేత



అమరాపురం రాయల్ జర్నలిజం: 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు తమ వంతు బాధ్యత గా తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసి వారిని మడకశిర పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం కార్యాలయం నందు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు మరియు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా మండల పరిధిలోని దేవగనపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మంజునాథ్ యాదవ్ కు ప్రశంస పత్ర అందజేయడం నాకు చాలా సంతోషంగా ఉందని ఆయన ఓ ప్రకటనలో వర్షం వ్యక్తం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషిచేసిన వారికి పార్టీలో ప్రత్యేక గుర్తింపు వారి కష్టానికి ఫలితంగా ప్రశంస పత్రాలతో సత్కరించడం చాలా ఆనందంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పే స్వామి కి మరియు శాసనసభ్యులు ఎమ్మెస్ రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# వరద బాధితులకు అండగా మేము సైతం అంటూ ఓ చిరు వ్యాపారి



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) సెప్టెంబర్ 12 : ఇటీవల సంబవించిన విపత్తుకు మేము సైతం అంటూ స్థానిక రైలుపేట వాస్తవ్యులు సుగుణ బైండింగ్ వర్క్స్ యజమాని పి.వీ.సుబ్బరామయ్య వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటామని ముందుకు వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కు పదివేల రూపాయలు చెక్కును బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కు అందజేశారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ముంచెత్తిన వరదలతో సర్వం కోల్పోయిన బాధిత ప్రజలను మళ్ళీ సాధారణ స్థితికి తీసుకువచ్చి, అన్ని విధాలా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కష్టాల నుండి వరద బాధితులను గట్టెక్కించే వరకు మన ప్రభుత్వం విశ్రమించబోదని, తోచిన సాయంతో ముందుకు రావాలని ఇచ్చిన పిలుపు మేరకు స్పందించి విరాళాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. వరద బాధితుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నా. వీరితో పాటు సాయానికి ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను అని బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలుయజేశారు. ఇంకనూ విరాళాలు ివ్వదలచిన దాతలు సి.ఎం రిలీఫ్ ఫండ్ పెరిట చెక్కు రూపంలో ఇవ్వవలసిందిగా ఆయన కోరారు.

# వక్ఫ్ బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ చట్ట సవరణ బిల్లు జాయింట్ పార్లమెంటరీ బిల్లును నిరసన



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 12: వక్ఫ్ బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ చట్ట సవరణ బిల్లు జాయింట్ పార్లమెంటరీ బిల్లును నిరసిస్తూ జమీయత వులే మా ఏ హింద్ మరియు మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా మరియు రాష్ట్ర సభ్యులు ప్రతి పాఠశాలలో యుద్ధ ప్రాతిపదికంగా క్యాంపైను నిర్వహించినారు దాదాపు ఈరోజు జడ్పీ ఉర్దూ హై స్కూల్ మార్కెట్ దపేదర్ పల్లి మదీనా స్కూల్ విస్డం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మరియు దీనియాత్ పలు మక్తబ్యులలో సుమారుగా 1850 మంది పిల్లలు చేత తమ తల్లిదండ్రులను తమ సోదరులను తమ బంధుమిత్రులతో క్యూఆర్ కోడ్ ద్వారా ఈమెయిల్ ద్వారా వ్యతిరేకత తెలియచేయాలని పిల్లలలో అవేర్నెస్ క్యాంపెయిన్ నిర్వహించినారు దీని ద్వారా ఒకే రోజులో వందల సంఖ్యలో వ్యతిరేకత ఇమెయిల్ పంపించడం జరిగినది మౌలానా ఇందాదుల్లా ఖాస్మి , రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్, సయ్యద్ సాహుల్ హమీద్ ఆజాద్ ఎడ్యుకేషన్ అండ్ మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, అష్రాఫ్ జిల్లా అధ్యక్షులు, మస్తాన్ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, అమీర్జాన్ ముఫ్తీ అక్బర్ , ఖారి ఫజల్, మహబూబ్ అలీ ఖాన్ పాలుపంచుకున్నారు

# జగన్‌ను కోర్టుకు లాక్కెళ్తున్న మంత్రి నారాయణ



అమరావతి : జగన్ రెడ్డిపై ఎన్ని కేసులు ఉన్నా ఆయన న్యాయవ్యవస్థను ధిక్కరిస్తూ కోర్టులకు హాజరు కావడం లేదు. చివరికి తనపై హత్యాయత్నం జరిగిందని చెప్పుకుని కేసును ఎన్ఐఏకి ఇచ్చినా ఆ కేసులో సాక్ష్యం చెప్పేందుకు ఆయన కోర్టుకు హాజరు కావడం లేదు.సీఎంగాదిగిపోయినా అదే పద్దతి. అయితే ఇక ముందు అలా సాధ్యం కాదని.. కోర్టులకు హాజరు కావాల్సిందేనని తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. దీనికి మాజీ మంత్రి నారాయణ కారణం అవుతున్నారు.జగన్ రెడ్డికి ఐదేళ్ల పాటు పాస్ పోర్టు కావాలంటే ఖచ్చితంగా విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు వెళ్లి రూ. ఇరవై వేల పూచికకత్తు స్వయంగా సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. ప్రస్తుత మంత్రి నారాయణ.. తాను మంత్రిగా లేనప్పుడు తనపై తప్పుడు ప్రచారాలు చేసినందున పరువు నష్టం పిటిషన్ దాఖలు చేశారు. అది విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో పెండింగ్ లో ఉంది. ఈ కేసులో కోర్టు జగన్ పాస్ పోర్టును ఏడాదికే అనుమతి ఇచ్చింది. దీనిపైనే జగన్ కోర్టుకెళ్లారు. ఐదేళ్ల పాస్ పోర్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన హైకోర్టు.. మిగతా షరతులన్నీ వర్తిస్తాయని స్పష్టం చేసింది. స్వయంగా కోర్టుకు వెళ్లి పూచికత్తు సమర్పించాలని ఆదేశించింది.జగన్మోహహన్ రెడ్డి పదవి నుంచి దిగిపోయాక స్వయంగా కోర్టుకు హాజరవడం ఇదే మొదటి సారి. ఇక నుంచి రెగ్యులర్ గా ఆయన షెడ్యూల్స్ కోర్టుల చుట్టూనే ఉంటాయని అనుకోవచ్చు. ఎందుకంటే.. దేశంలో ఏ రాజకీయ నేతపై కూడా లేనన్నికేసులు జగన్ పై ఉన్నాయి. అవి ఆషామాషీ కేసులు కావు. పైగా వ్యవస్థల్ని ప్రభావితం చేసి విచారణలను ఆలస్యం చేస్తున్నారన్న ఆరోపణలు కూడా ఎదుర్కొంటున్నారు.

# బిజెపికి ఆశా'కిరణం'.. ఏపీ పగ్గాలు ఆయనకే!



అమరావతి :ఏపీ పై బీజేపీ ఫోకస్ పెట్టిందా? బలపడడానికి ఇదే సరైన సమయం అని భావిస్తోందా? ఒక సామాజిక వర్గాన్ని తన వైపు తిప్పుకునేలా చూస్తోందా?అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీలు ఉన్నాయి. తెలుగుదేశం పార్టీకి కమ్మ, బీసీల మద్దతు ఉంది. జనసేనకు కాపు సామాజిక వర్గం అండగా నిలబడుతోంది. బిజెపి కి మాత్రం ఆ పరిస్థితి లేదు. అందుకే ఒక ప్రధాన సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసుకోవాలని బిజెపి హై కమాండ్ భావిస్తున్నట్లు సమాచారం. వైసిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీ వెంట నడిచింది రెడ్డి సామాజిక వర్గం. కానీ ఈ ఎన్నికల్లో మాత్రం జగన్ వైఖరి నచ్చక సైలెంట్ అయింది. ఇప్పుడు కూటమి గెలుపుతో టిడిపిలోకి వెళ్లలేక.. కాంగ్రెస్ పార్టీకి ఆదరణ లేక రెడ్డి సామాజిక వర్గం సతమతమవుతోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి వారికి ఆశాదీపంలా కనిపిస్తోంది. అందుకే రెడ్డి సామాజిక వర్గం నేతలు బిజెపి హై కమాండ్ తో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.ఇదే సమయంలో బిజెపి వేరే ఆలోచన పెట్టుకుంది. ఈసారి రెడ్డి సామాజిక వర్గానికి బిజెపి రాష్ట్ర పగ్గాలు అప్పగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

**ఇప్పటివరకు నలుగురికి పగ్గాలు**

రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి నలుగురు బిజెపి అధ్యక్షులుగా పనిచేశారు. 2014లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్ష పదవిని కంభంపాటి హరిబాబు దక్కించుకున్నారు. ఎక్కువ రోజులు పాటు అధ్యక్ష పదవిలో కొనసాగారు. అటు తరువాత మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆ పదవిని చేపట్టారు. ఆయన తరువాత సోము వీర్రాజు ఆ పదవిలో కొనసాగారు. ప్రస్తుతం పురందేశ్వరి రాష్ట్ర అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. ఇప్పటివరకు అధ్యక్ష పదవి చేపట్టిన నలుగురు ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారే. ఇందులో ఇద్దరు కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు కాగా.. ఇద్దరు కాపు సామాజిక వర్గానికి చెందినవారు. రెడ్డి సామాజిక వర్గానికి ఇంతవరకు ఛాన్స్ దక్కలేదు. అందుకే ఈసారి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతకు ఏపీ పగ్గాలు అప్పగించాలని హై కమాండ్ భావిస్తోంది.

**తెరపైకి కిరణ్ కుమార్ రెడ్డి**

బిజెపి హై కమాండ్ అదే ఆలోచన చేస్తే మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి అధ్యక్ష పీఠం తప్పకుండా దక్కుతుందని తెలుస్తోంది. ఆయన ఉమ్మడి రాష్ట్రానికి చివరి సీ.ఎం. అంతకుముందు అసెంబ్లీ స్పీకర్ గా వ్యవహరించారు. 2014 రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీని విభేదించారు. ఆ పార్టీ నుంచి బయటకు వచ్చారు. బిజెపిలో చేరారు. ఎన్నికల్లో రాజంపేట పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేయడం, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో బిజెపి హై కమాండ్ ఆయన వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణతో పాటు ఏపీ అధ్యక్షుల పేర్లు ఖరారు చేసే పనిలో హై కమాండ్ ఉంది. కిరణ్ కుమార్ రెడ్డి పేరు దాదాపు ఖరారు చేసినట్లు.. ఒకటి రెండు రోజుల్లో ప్రకటించే ఛాన్స్ ఉన్నట్లు కూడా జోరుగా ప్రచారం సాగుతోంది.

**ఆ సామాజిక వర్గం యూ టర్న్**

కాంగ్రెస్ పార్టీకి చెందిన చాలామంది నాయకులు వైసీపీలోకి వెళ్లారు.వైసిపి ఓడిపోవడంతో ఆ నేతల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.ముఖ్యంగా రాయలసీమకు చెందిన రెడ్డి సామాజిక వర్గం నేతలు డిఫెన్స్ లో ఉన్నారు. కిరణ్ కుమార్ రెడ్డికి పార్టీ పగ్గాలు అప్పగిస్తే.. వారంతా బిజెపిలోకి వచ్చే అవకాశం ఉంది. వచ్చే ఎన్నికల నాటికి బిజెపిని పటిష్ట స్థితిలో ఉంచేందుకు కిరణ్ కుమార్ నియామకం దోహదపడుతుందని హై కమాండ్ భావిస్తోంది. అదే జరిగితే రెడ్డి సామాజిక వర్గానికి బిజెపి పగ్గాలు వచ్చే ఛాన్స్ స్పష్టంగా కనిపిస్తోంది.

# బాత్రూంలో ఉండగా వీడియో తీసిన పీఈటీ.. రోడెక్కిన విద్యార్థినిలు



హైదరాబాద్ : న్యాయం చేయాలంటూ 500 మంది విద్యార్థినులు రోడ్డెక్కిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగింది. తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో దారుణం వెలుగులోకి వచ్చింది.పీఈటిని సస్పెండ్ చేయాలని ట్రైబల్ సోషల్ వెల్ఫేర్ విద్యార్థినులు డిమాండ్ చేశారు. 500 పైగా విద్యార్థినులకు రెండు బాత్రూంలు మాత్రమే ఉన్నాయని వాపోయారు. విద్యార్థినులకు నెలవారి పీరియడ్ ఉన్న సమయంలో బాత్రూంలో స్నానం చేస్తున్న సమయంలో పీఈటి టీచర్ లేట్ ఎందుకు అవుతుందని డోర్ పగలగొట్టి.. లోనికి వచ్చి తన ఫోన్ తో వీడియో రికార్డు చేస్తూ కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీఈటి జ్యోత్స్న విద్యార్థినులను పెట్టె ఇబ్బందులు భరించలేక పోతున్నామని వాపోయారు.పీఈటి సైకో అంటూ .. బైపిసి మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినులు సిరిసిల్ల సిద్దిపేట ప్రధాన రహదారి పై ధర్నాకు దిగామని కన్నీరుమున్నీరుగా విలపించామన్నారు. మేము బాత్రూంలో స్నానం చేస్తున్న సమయంలో లోనికి వచ్చి బట్టలు లేకుండా వీడియోలు తీస్తు బూతులు తిడుతూ కొడుతూ.. తీసుకెళ్తుందని విద్యార్థినులు రోడ్డెక్కి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలేజీలో పార్ట్ టైం జాబ్ చేస్తున్న పిఈటీ జోత్స్న పెట్టే ఇబ్బందులు భరించలేక ఇందిరమ్మ కాలనీలోని ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థినులు ఉదయం 5 గంటలకు సిరిసిల్ల, సిద్దిపేట ప్రధాన రహదారి పై కూర్చొని ఆందోళన వ్యక్తం చేశారు. కొట్టిన దెబ్బలని చూపిస్తూ విద్యార్థినులు రోదిన్నారు. సైకో టీచర్ ని సస్పెండ్ చేయాలంటూ ఆందోళన చేపట్టారు. ధర్నా చేస్తున్న స్థలానికి చేరుకున్న ఎంఈఓ రఘుపతి, పోలీసులు హుటా హుటిన చేరుకున్నారు. పిఈటీ జ్యోత్స్నను విధుల నుండి తప్పిస్తున్నామని డీఈఓ హామీతో విద్యార్థినిలు ఆందోళన విరమించారు.

# కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడికి కీలక పదవి



అమరావతి : కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడికి కీలక పదవి వరించింది. ఆసియా పసిఫిక్ సభ్యదేశాల ఛైర్మన్‌గా ఆయన ఎన్నికయ్యారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న రెండో ఆసియా-పసిఫిక్ మంత్రుల స్థాయి సదస్సులో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రామ్మోహన్‌నాయుడి పేరును సింగపూర్ ప్రతిపాదించగా భూటాన్ బలపరిచింది. మిగతా సభ్యదేశాలన్నీ ఆమోదం తెలపడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. దేశం తరఫున తనకు ఈ అరుదైన గౌరవం దక్కిందని, ఎంతో ఆనందంగా ఉందన్నారు రామ్మోహన్‌నాయుడు. దేశం తరఫున తనకు దక్కిన ఈ గౌరవాన్ని తాను బాధ్యతగా స్వీకరిస్తానని, విమానయాన రంగాన్ని సాధారణ ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకుని రావడానికి ప్రయత్నిస్తానన్నారు.కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు బుధవారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో పౌర విమానయా నానికి సంబంధించిన 2వ ఆసియా-పసిఫిక్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన, సహకార శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్, ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ సాల్వటోర్ సియాచిటానో, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ కార్యదర్శి వుమ్లున్మాంగ్ వువాల్నమ్ పాల్గొన్నారు. ఆసియా-పసిఫిక్ ప్రాంతం నుండి 29 దేశాల ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

# ప్రధాని మోడీని ఇంటికి పిలిచి విమర్శల పాలవుతున్న సుప్రీం చీఫ్ జస్టిస్..!

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోడీ తాజాగా భారత ప్రధాన న్యాయ మూర్తి డీవై చంద్రచూడ్ ఇంటికి వెళ్లడం విమర్శలకు కారణమవుతోంది. ప్రధాని మోడీని తన ఇంట్లో గణేశ్ పూజకు ఆహ్వానించిన సీజేఐ చంద్రచూడ్ పైనా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఇదే అంశంపై ప్రముఖ లాయర్ ప్రశాంత్ భూషణ్ తో పాటు పలువురు రాజకీయ నేతలు సైతం విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే దీనిపై మోడీ కానీ, సీజేఐ కానీ ఇంతవరకూ స్పందించలేదు.సీజేఐ ఇంట్లో గణేష్ పూజకు ప్రధాని మోడీ వెళ్లిన వ్యవహారంపై లాయర్ ప్రశాంత్ భూషణ్ ఎక్స్ లో పోస్టు పెట్టారు. ఇందులో ఆయన "మోదీని తన నివాసంలో వ్యక్తిగతంగా కలుసుకునేందుకు సీజేఐ చంద్రచూడ్ అనుమతించడం దిగ్భ్రాంతికరం. కార్యనిర్వాహక వ్యవస్థ నుండి పౌరుల ప్రాథమిక హక్కును రక్షించే బాధ్యత మరియు ప్రభుత్వం రాజ్యాంగ పరిధిలో పని చేస్తుందని నిర్ధారించే బాధ్యత కలిగిన న్యాయవ్యవస్థకు చాలా చెడ్డ సంకేతాలను పంపుతుంది. అందుకే కార్యనిర్వాహక మరియు న్యాయవ్యవస్థ మధ్య ఆయుధాల పొడవు వేరుగా ఉండాలి" అంటూ వ్యాఖ్యానించారు.శివసేన ఉద్ధవ్ వర్గం నేత సంజయ్ రౌత్ మరింత ముందుకెళ్లి సీజేఐపై విమర్శలు గుప్పించారు. మోడీని ఇంటికి పిలిపించుకున్న ఆయన మనకు న్యాయం చేయగలరా అంటూ ఎంపీ సంజయ్ రౌత్ ప్రశ్నించారు. గణేష్ పూజ కోసం మోడీ ఎన్ని ఇళ్లకు వెళ్లారో తెలియదు కానీ సీజేఐ ఇంటికి వెళ్లి మాత్రం హారతి ఇచ్చారన్నారు. రాజ్యాంగానికి కాపలాదారుగా ఉండాల్సిన వ్యక్తి రాజకీయ నేతల్ని ఇలా కలవడం ప్రజలకు తప్పుడు సంకేతాలు ఇస్తుందన్నారు. శివసేన కేసులో కేంద్రం మరో పార్టీగా ఉందని, ఇప్పుడు సీజేఐ మోడీని కలిశారు కాబట్టి ఆయన ఈ కేసు విచారణకు దూరంగా ఉంటే మంచిందంటూ సంజయ్ రౌత్ వ్యాఖ్యానించారు.

# ఇప్పుడు సికింద్రాబాద్ నుంచి విజయవాడకు ఎన్ని గంటలలో తెలుసా?



అమరావతి : భారతదేశ తొలి బుల్లెట్ రైలు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గుజరాత్ లోని అహ్మదాబాద్ నుంచి దేశ వాణిజ్య రాజధాని ముంబయి వరకు బుల్లెట్ రైలు నిర్మాణ మార్గం జరుగుతోంది.వచ్చేఏడాది చివరకు పట్టాలెక్కించే అవకాశం ఉన్నట్లు రైల్వే మంత్రి అశ్వనీవైష్ణవ్ వెల్లడించారు. ఈ బుల్లెట్ రైలు నుంచి స్ఫూర్తి పొందిన భారతీయ రైల్వే తానే సొంతంగా బుల్లెట్ రైళ్ల తయారీకి పూనుకుంది. గంటకు 250 కిలోమీటర్ల వేగంతో నడిచే రెండు రైలు సెట్లను తయారుచేయబోతున్నారు. దీనికి సంబంధించి బిడ్లను కూడా రైల్వే ఆహ్వానించింది. ఇవి అందుబాటులోకి వస్తే సికింద్రాబాద్ నుంచి విజయవాడకు రెండు గంటల్లో, విశాఖపట్నంకు నాలుగు గంట్లలో చేరుకునే అవకాశం ఉంది.

**బిడ్లను ఆహ్వానించిన భారతీయ రైల్వే**

చెన్నైలోని ఐసీఎఫ్ లో వీటిని తయారు చేస్తారు. రైల్వేలను సాధ్యమైనంత వేగంగా అత్యాధునిక రవాణా సాధనంగా మార్చాలనే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉంది అందులో భాగంగానే సెమీ హైస్పీడ్ రైళ్లయిన వందేభారత్ ను ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల మధ్య ఇవి పరుగులు తీస్తున్నాయి. పూర్తి హైస్పీడ్ రైళ్లను ప్రారంభించాలనే యోచనలోనే తాజాగా బిడ్లను పిలిచింది. ప్రస్తుతానికి రెండు సెట్లను తయారు చేస్తారు. వాటిని పరీక్షించిన తర్వాత ఏమైనా మార్పుచేర్పులు ఉంటే సరిచేసిన తర్వాత భారీసంఖ్యలో ఉత్పత్తి చేపడతారు. విదేశాలకు ఎగుమతి చేయాలనే యోచనలో కూడా భారతీయ రైల్వే ఉంది.

**మొదటి ఏసీలో స్నానానికి వేడినీళ్లు**

గంటకు 250 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఈ రెండు రైలు సెట్లను ఉక్కుతో తయారు చేస్తున్నారు. ప్రస్తుతం మనదేశంలో రైళ్లు గరిష్టంగా గంటకు 160 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీస్తున్నాయి. భవిష్యత్తులో వీటిని 250 కిలోమీటర్లకు పెంచుతున్నారు. ఈనెల మొదటివారంలో రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ బెంగళూరులో వందేభారత్ స్లీపర్ రైలు సెట్ ను ప్రారంభించారు. వీటిల్లో ఉన్న ఇంటరీయర్ కానీ, అత్యాధునిక సౌకర్యాలుకానీ అచ్చెరువొందిస్తున్నాయి. డిస్ ప్లే ప్యానెళ్లు, రైలు మొత్తం సెక్యూరిటీ కెమెరాలు, వికలాంగుల కోసం ప్రత్యేక బెర్తులు, అత్యాధునిక టాయిలెట్లు, మొదటి ఏసీలో స్నానం చేసేందుకు వేడినీటి సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. వందేభారత్ స్లీపర్ వెర్షన్ ను అప్ గ్రేడ్ చేసేందుకు హైదరాబాద్ కు చెందిన బీఈఎంఎల్ ముమ్మరంగా పనులు చేస్తోంది.

# రైతులకు రూ.లక్ష.. మార్గదర్శకాలు విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం



అమరావతి : ఏపీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు పగ్గాలు చేపట్టిన తర్వాత రైతులకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా వచ్చిన వరదల్లో నష్టపోయిన అన్నదాతలకు అదనపు పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు.అలాగే పంటలకు ఎవరెవరు బీమా చేయించుకున్నారు? ఎవరెవరు బీమా చేయించుకోలేదు? బీమా చేయించుకోకపోతే వారికి ఏవిధంగా పరిహారం అందించాలనే విషయంపై అధికారులతో సమాలోచనలు జరుపుతున్నారు. నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని ప్రకటించారు.

**మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం**

తాజాగా ఏపీలో పంటల బీమాకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. ఖరీఫ్ సీజన్ లో సాగయ్యే పంటలకు బీమా అమలు చేయనున్నారు. ఆన్ లైన్ లో నమోదు చేయించుకొని ఈకేవైసీ చేయించుకోవాలి. ఇలా చేయించుకుంటేనే పంటల బీమా వర్తిస్తుంది. రైతులు త్వరపడాలని జిల్లా వ్యవసాయశాఖాధికారులు సూచిస్తున్నారు. బీమాకు దరఖాస్తు చేసుకున్న రైతులకు వరిపంట సాగుచేస్తే వారికి హెక్టారుకు రూ.లక్ష చొప్పున పరిహారం అందుతుంది. అలాగే హెక్టారు పత్తికి రూ.లక్ష, వేరుశనగ పంటకు రూ.70వేల చొప్పున బీమా పరిహారం అందుతుంది.

**మూడు యూనిట్లుగా జిల్లా విభజన**

బీమా కోసం జిల్లాను మూడు యూనిట్లుగా విభజించారు. గ్రామస్థాయి యూనిట్లలో వరి పంటలు, మండల స్థాయి యూనిట్లలో కంది, జొన్న, ఎండుమిర్చి, ఆముదం పంటలతోపాటు జిల్లా స్థాయి యూనిట్లలో సజ్జ, ఉల్లి, కొర్ర పంటలకు ఉచిత బీమా వర్తించనుంది. వేరుశనగ పంటకు జులై 16 నుంచి అక్టోబరు 31 వరకు, పత్తికి జులై 1 నుంచి నవంబరు 30 వరకు వాతావరణ బీమా అమలును లెక్కిస్తారు. గతేడాది ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో కొన్ని పంటలకు బీమా అమలు చేయలేదు. వీటికి కూడా ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసింది. దీనివల్ల ఉమ్మడి కర్నూలు జిల్లాల్లోని వేరుశనగ, మిరప, వరి, పత్తి పంటలు సాగు చేసే రైతులకు లాభం కలుగుతుంది.

# 17 నుంచి జిల్లా వ్యాప్తంగా "స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛతా" కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలి

- **పంచాయితీలు, మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టండి**
- **ఘన, ద్రవ్య వ్యర్థాల నిర్వహణ పక్కగా చేయాలి**
- **కార్తీక వన మహోత్సవం వరకు జిల్లా వ్యాప్తంగా విరివిగా మొక్కలు నాటాలి**
- **జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



రాయల్ జర్నలిజం రాయచోటి సెప్టెంబర్ 12: ఈనెల 17 నుంచి జిల్లా వ్యాప్తంగా "స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛతా" కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం విజయవాడ నుంచి స్వచ్ఛతాహి సేవ అంశంలో భాగంగా. రాష్ట్రంలో ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు చేపట్టనున్న "2024 స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛతా" కార్యక్రమాలకు సంబంధించి వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు రాయచోటి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు.వీసీ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను పంచాయతీలు, గ్రామాలు, పట్టణాలలో విస్తృతంగా అమలు చేసి పారిశుధ్యం నిర్వహణను మెరుగుపరచాలన్నారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు "2024 స్వభావ్ స్వచ్ఛతా - సంస్కార్ స్వచ్ఛతా" కార్యక్రమాలలో భాగంగా. స్వచ్ఛతాహి భాగ్యదారి, సంపూర్ణ స్వచ్ఛత, సఫాయి మిత్ర సురక్ష సివిర్స్ అంశాలలో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. అక్టోబర్ 2ను మహాత్మునికి నివాళిగా స్వచ్ఛభారత్ దివస్ గా పరిగణిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి ఈ నెల 13 నుంచి 17 వరకు తగిన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని, ఇందుకు రోజువారి కార్యక్రమాలకు రూపకల్పన చేయాలన్నారు. సూచించారు. జిల్లావ్యాప్తంగా పరిశుభ్రత లక్ష్య యూనిట్లు (క్లీన్లీనెస్ టార్గెట్ యూనిట్స్)ను గుర్తించాలని సూచించారు. పంచాయితీలు, మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టండి. ఘన, ద్రవ్య వ్యర్థాల నిర్వహణ పక్కగా చేయాలి. ఈ కార్యక్రమాలలో ప్రజలను కూడా విరివిగా భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ తెలిపారు. క్లీన్ అండ్ గ్రీన్ పచ్చదనం పెంపులో భాగంగా కార్తీక వనమహోత్సవం వరకు జిల్లా వ్యాప్తంగా విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. పారిశుద్ధ్యం నిర్వహణ అంశంలో సాంస్కృతిక పండుగలు నిర్వహించాలన్నారు. ఘన, ద్రవ్య వ్యర్థాల నిర్వహణను తప్పనిసరిగా చేయాలని, ఇందుకు ప్రజల్లో కూడా అవగాహన కలిగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డ్వామా, పంచాయతీ, జిల్లా పరిషత్ డిఆర్డిఏ, ఆర్డబ్ల్యూఎస్, వైద్య ఆరోగ్యం, ఐసిడిఎస్, మున్సిపల్, టూరిజం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లను నిర్బంధించిన చైనా..!

న్యూఢిల్లీ : చైనాలో ఇప్పుడు ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లను నియంత్రించేందుకు జిన్‌పింగ్ సర్కారు సిద్ధమైంది. తాజాగా ముగ్గురు ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లను బీజింగ్ అధికారులు ఆగస్టులో బంధించినట్లు బ్లూమ్‌బెర్గ్ పత్రిక కథనంలో పేర్కొంది. ఈ వార్త ఆ రంగంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ముగ్గురిలో ప్రభుత్వ రంగానికి చెందిన హైటాంగ్ సెక్యూరిటీస్‌కు చెందిన ఓ బ్యాంకర్ దేశం నుంచి పారిపోగా.. అతడిని విదేశాల్లో అరెస్టు చేసి చైనాకు తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. గతేడాది చైనాలో ప్రముఖ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్ బావో ఫాన్ అదృశ్యం కలకలం రేపింది. అతడిని ఓ కేసు దర్యాప్తు నిమిత్తం అప్పట్లో అదుపులోకి తీసుకొన్నారు. తాజాగా అధికారులు బంధించిన వారిలో షెన్‌వాన్ హాంగ్‌యూవాన్ గ్రూప్ జనరల్ మేనేజర్ వాంగ్‌ఝోపింగ్, గ్యూవాన్ సెక్యూరిటీస్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ విభాగం అధిపతి వాంగ్ చెన్ ఉన్నారు. హైటాంగ్ సెక్యూరిటీస్ సహా పలు బ్రోకరేజీ సంస్థలు తమ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లను పాస్‌పోర్టులు అప్పజెప్పాలని కోరినట్లు తెలుస్తోంది. ఇక వ్యక్తిగత, వృత్తిపరమైన విదేశీ పర్యటనలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని వెల్లడించాయి. చివరికి ఉద్యోగం రాజీనామాకు కూడా అనుమతి అవసరమని పేర్కొన్నాయి. ఇక ఈ బ్యాంకర్లకు విదేశీ పర్యటనలకు అనుమతి ఇచ్చినా.. ఆయా సంస్థల సహోద్యోగి వీరితోపాటు ఉంటారు. ముందుగా నిర్ణయించిన ప్రదేశాల్లోనే వీరు తమ కార్యకలాపాలను పూర్తి చేయాల్సి ఉంటుంది. చైనా నియంత్రణ సంస్థల నుంచి ఆయా కంపెనీలకు ప్రైవేటుగా వచ్చిన ఆదేశాల ఆధారంగానే ఈ నిర్ణయం తీసుకొన్నారు. ప్రభుత్వం ఆయా సంస్థల ఐపీవోలు, నిధుల సేకరణ కార్యక్రమాన్ని నిశితంగా పరిశీలిస్తోందని.. అవసరమైతే ఆ బ్యాంకర్లను ప్రశ్నించేందుకు పిలుస్తారని కొన్ని సంస్థలు చెబుతున్నాయి. గతంలో ప్రభుత్వరంగ కంపెనీల్లో సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, కమ్యూనిస్టు పార్టీ అధికారులు మాత్రమే పాస్‌పోర్టును ఇలా సమర్పించేవారు. చైనాలో బ్రోకరేజీ పరిశ్రమ, దేశీయ మార్కెట్ కార్యకలాపాల విలువ 1.7 ట్రిలియన్ డాలర్లుగా అంచనా. ప్రస్తుతం ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఫైనాన్షియల్ రంగంలో పనిచేసే ఉద్యోగుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీస్తాయని బీజింగ్‌లోని ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ డైరెక్టర్ ఛాన్సన్ అండ్ కో పేర్కొన్నారు. ప్రస్తుతం 147 ప్రముఖ బ్రోకరేజీ సంస్థల్లో 8,700 మంది ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లున్నారు. వీరు ఐపీవోలు, షేర్ల విక్రయాలు వంటి కార్యకలాపాలను నిర్వహిస్తారు.

# చంద్రబాబు అభ్యర్థనకు మోదీ అంగీకరిస్తారా..!

అమరావతి :ఏపీలో ప్రధాన ప్రాజెక్టుల భవిష్యత్ కేంద్ర సహకారం పైన ఆధార పడింది. అమరావతి..పోలవరం విషయంలో కేంద్రం ఇప్పటికే సానుకూలంగా స్పందించింది. అమరావతికి రూ 15 వేల కోట్ల రుణం ఇప్పించేందుకు ముందుకు వచ్చింది.పోలవరం కొత్త డీపీఆర్‌కు ఆమోదం తెలిపింది. ఇదే సమయంలో ఏపీ ప్రభుత్వం నుంచి కేంద్రానికి తాజాగా మరో అభ్యర్ధన అందింది. దీని పైన ఇప్పుడు తీసుకొనే నిర్ణయం పోలవరం ప్రాజెక్టుకు కీలకంగా మారనుంది.

**కేంద్రానికి ప్రతిపాదన :** పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఏపీ ప్రభుత్వం కేంద్రానికి మరో ప్రతిపాదన సిద్దం చేసింది. పోలవరం ప్రాజెక్టులో అత్యంత ప్రధానమైన కొత్త డయాఫ్రం వాల్, దానిపై ఎర్త్ కమ్ రాక్‌ఫిల్ (ఈసీఆర్ఎఫ్) డ్యాం నిర్మాణాలను సమాంతరంగా చేపట్టేందుకు తక్షణమే రూ.7 వేల కోట్లు మంజూరు చేయాలంటూ కేంద్రాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ కోరనుంది. ప్రాజెక్టులో మిగిలిన ప్రధాన డ్యాం పనులు పూర్తి చేసేందుకు రూ.12,127 కోట్లు కేటాయించాలని కేంద్ర కేబినెట్ ఇప్పటికే నిర్ణయించింది. ఈ సమాచారాన్ని కేంద్ర జలశక్తి శాఖ రాష్ట్రానికి చేరవేసింది.

**తాజా నిర్ణయంతో :** 2025 మార్చిదాకా అవసరమయ్యే నిధుల కోసం అభ్యర్థన పంపాలని సూచించింది. దీంతో వెంటనే రూ.7 వేల కోట్లు విడుదల చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు విజ్ఞాపన పంపనుంది. కేంద్రం తప్పకుండా సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తోంది. ఇంకోవైపు.. ప్రాజెక్టుకు కేంద్రం రూ.12,127 కోట్లు మంజూరు చేసేందుకు అంగీకరించడం.. కొత్త వాల్, ఈసీఆర్ఎఫ్ డ్యాం నిర్మాణాలను వచ్చే నవంబరు నుంచే మొదలుపెట్టేందుకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

**ప్రభుత్వం కసరత్తు :** కొత్త టెండర్లకు వెళ్లకుండా.. ఇప్పటికే నిర్మాణ పనులు చేపడుతున్న మేఘా ఇంజనీరింగ్ సంస్థకే వాటి నిర్మాణ పనులు అప్పగించాలని నిర్ణయించారు. ఈ మేరకు జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ ఇటీవల మెమో జారీ చేశారు. నవంబరు నుంచి కొత్త వాల్ నిర్మాణ పనులు చేస్తూనే.. దానిపై సమాంతరంగా ఈసీఆర్ఎఫ్ డ్యాం కూడా కట్టడం వల్ల రెండు సీజన్లు కలిసొస్తాయని.. ఏడాదిన్నరలోనే ఈ రెండు కీలక నిర్మాణాలు పూర్తవుతాయని విశ్వసిస్తోంది. జలశక్తి శాఖ కూడా 2027 నాటికి పోలవరం తొలిదశ పూర్తికావాలని లక్ష్యం విధించింది. దీంతో, ఇప్పుడు కేంద్ర నిర్ణయం ఏంటనేది కీలకంగా మారుతోంది.

# విజయనగరం జిల్లాలో విషాదం,భార్య కళ్లెదుటే కొట్టుకుపోయిన భర్త, గాలింపు ముమ్మరం



అమరావతి : విజయ నగరం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. డ్వాక్రా రుణం తీసుకుని భార్య భర్తలు ఇంటికి వెళ్తుండగా వరద ప్రవాహంలో భర్త కొట్టుకుపోయిన విషాదఘటన చోటు చేసుకుంది. భార్య కళ్లెదుటే వరద నీటిలో భర్త కొట్టుకుపోతుండగా భర్తని కాపాడాలని కేకలు వేసినా ఫలితం లేకుండా పోయింది. ఆమె కళ్ల ముందే భర్త వరద నీటిలో కొట్టుకుపోయాడు. ఏపీఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ విషాద ఘటన విజయనగరం జిల్లా గంట్యాడ మండలంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. విజయనగరం జిల్లా ఎల్. కోట మండలం చందులూరి గ్రామానికి చెందిన అప్పలబత్తుల సతీష్ (35) భార్య వరలక్ష్మితో కలిసి అత్తవారి గ్రామం గంట్యాడ మండలం చంద్రంపేటకు మంగళవారం వెళ్లారు. బుధవారం భార్య పేరు మీద వచ్చిన డ్వాక్రా డబ్బులు తీసుకుని ద్విచక్ర వాహనంపై గ్రామానికి వెళ్తున్నారు. గ్రామానికి సమీపంలోని పెద్దగెడ్డ వాగు కల్వర్టు దాటుతుండగా నీటి ప్రవాహం, అందులో నాచు కారణంగా అదుపుతప్పి పడిపోయారు. సతీష్ హఠాత్తుగా వాగులోకి కొట్టుకుపోయారు. రక్షణ స్తంభాన్ని పట్టుకుని వేలాడుతున్న వరలక్ష్మిని స్థానికులు రక్షించారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సతీష్ కరెంటు, ఇనుప వస్తువులకు సంబంధించిన పనులు చేస్తుంటారు. చాలా ఏళ్ల క్రితమే విద్యుదాఘాతానికి గురై ఒక చేతిని కోల్పోయారు. ప్లాస్టిక్ చేతిని అమర్చుకుని పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో దిచక్ర వాహనం అదుపు తప్పిన సమయంలో ఒక్క చేతితో పట్టు కోల్పోయడని, అందువల్లే వరద నీటి ప్రవాహనికి కొట్టుకుపోయాడని స్థానికులు చెబుతోన్నారు. సమాచారం అందుకున్న ఆర్డీవో సూర్యకళ, ఎమ్మార్వో నీలకంఠేశ్వరరావు, ఎస్ఐ సాయికృష్ణ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఏపీఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దింపి గాలింపు చర్యలు చేపట్టారు. అయితే ఎంతసేపటికి దొరకకపోవడంతో రాత్రి కావడంతో గాలింపు చర్యలు ఆపేశారు. అలాగే రాత్రి ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, కలెక్టర్ బీఆర్ అంబేద్కర్ కూడా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అధికారులతో మాట్లాడి గాలింపు చర్యలు ముమ్మరం చేపట్టారు. గురువారం ఉదయం గాలింపు చర్యలు ప్రారంభించారు. ఈ ఘటనపై పోలీసులు మిస్సింగ్ కేసును నమోదు చేశారు. దీంతో సతీష్ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు. బంధువులు రోదనలు మిన్నంటాయి. ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని ఓదార్చుతూ ప్రభుత్వం తరపున సహాయం చేస్తామని ఎమ్మెల్యే లలిత కుమారి హామీ ఇచ్చారు.

# పాత మద్యం బ్రాండ్లు సిద్దం – అమ్మకాలు, ధరలపై కొత్త ఫార్ములా..!




అమరావతి : ఏపీలో కొత్త మద్యం పాలసీ కసరత్తు తుది దశకు చేరుకుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బ్రాండెడ్ కంపెనీల మద్యం అందుబాటులోకి తెస్తున్నారు. ఈ మేరకు కంపెనీ ప్రతినిధులతోనూ చర్చలు జరిగాయి. ధరల పైన కొత్ ఫార్ములా పైన నిర్ణయానికి వచ్చారు. అదే సమయంలో మద్యం దుకాణాలను ప్రయివేటు వ్యక్తులకే అప్పగించటం ఖాయమైంది. పలు కొత్త నిర్ణయాలతో ప్రభుత్వ మద్యం పాలసీకి తుది రూపు ఇస్తున్నారు.

**మద్యం పాలసీ :** ఏపీలో కొత్త మద్యం పాలసీ సిద్దం అవుతోంది. అక్టోబర్ 1 నుంచి నూతన మద్యం పాలసీ అమలు దిశగా అడుగులు పడుతున్నాయి. ఈ పాలసీ తయారీ కోసం అన్ని అంశాలను సమగ్రంగా అధ్యయనం చేస్తోంది ఏపీ సర్కార్. దేశంలో ఇతర రాష్ట్రాల్లో మద్యం పాలసీలు ఏ విధంగా ఉన్నాయి.. ఆ పాలసీ వల్ల ఎదురయ్యే సమస్యలు ఏమిటి.. ప్రయోజనాలు ఏమిటి.. ఇలా అన్నింటిపైనా ఫోకస్ పెట్టింది. ఇకపై కొత్త ఎక్సైజ్ విధానంలో ప్రయివేటు వ్యక్తులకు ఆక్షన్ ద్వారా మద్యం దుకాణాలను కేటాయించనున్నారు. ఇప్పటికే పాలసీ పైన ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ పలు అంశాలపై చర్చించింది.

**ధరలు –అమ్మకాలపై :** బ్రాంది, విస్కీ, బీరుల్లో గతంలో ఉన్న బ్రాండ్లను ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్న బ్రాండ్లను విక్రయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. అన్ని నాణ్యమైన బ్రాండ్లను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటుంది. తక్కువ ధరకు మద్యం అమ్మకాలు చేయడంతో పాటు ఆదాయాన్ని పెంచుకునేలా కొత్త ఎక్సైజ్ పాలసీలో కసరత్తును ప్రభుత్వం చేస్తున్నట్లు తెలిసింది. గత అయిదేళ్ల కాలంలో అందుబాటులో లేకుండా పోయిన ప్రముఖ బ్రాండ్ల మద్యం ఏపీలో తిరిగి అందుబాటులోకి రానుంది. ధరలపై కంపెనీ ప్రతినిధులతోనూ చర్చలు జరిగాయి.

**మంత్రివర్గం ముందుకు :** రాష్ట్రంలో ఎంఎన్‌సీ బాండ్లకు పర్మిషన్లు ఇవ్వాలని ఆలోచిస్తోంది. తక్కువ ధర కేటగిరిలో క్వార్టర్ బాటిల్‌ను రూ.80 నుంచి రూ.90 లకే అందించాలని ప్రణాళికలు రచిస్తోంది. వీటిన్నింటినీ పరిశీలించి నూతన మద్యం విధానాన్ని మంత్రివర్గ ఉపసంఘం రూపొందించనుంది. అలాగే మద్యం విషయంలో అక్రమాలకు తావులేకుండా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తక్కువ ధరలకే నాణ్యమైన మద్యం..అమ్మకాల్లో మెరుగైన విధానం పైన కసరత్తు తుది దశకు చేరింది. సీఎంతో చర్చించిన తరువాత వచ్చే మంత్రివర్గ సమావేశంలో నూతన మద్యం పాలసీని ఆమోదించనున్నారు.

# కడిగిన ముత్యం చంద్రబాబు – నిరూపించేది ప్రత్యర్థులే !



అమరావతి : చంద్రబాబు అవినీతి చేశారంటూ ఐఎంజీ భరత భూముల కేసుల్లో కింద 30 అవినీతి కేసులు పెట్టుకున్న విజయసాయిరెడ్డి వంటి వాళ్లు వేసిన పిటిషన్ ను కనీస ఆధారాలు కూడా లేవని తెలంగాణ హైకోర్టు కొట్టి వేసింది. నిజానికి ఐఎంజీతో పాటు చంద్రబాబుపై అనేక ఆరోపణలు చేస్తూ వేసిన పిటిషన్లను కోర్టులు ఎన్ని సార్లు కొట్టేశాయో లెక్కలేదు. అయినా ఆ విషయాలను దాచి పెట్టి మళ్లీ మళ్లీ పిటిషన్లు వేస్తూనే ఉన్నారు. ఏళ్లు గడుస్తున్నా కనీస ఆధారాలూ చూపించలేకపోతన్నారు. చంద్రబాబుకు క్లీన్ చిట్ ఇప్పిస్తున్నారు.

**చిన్న తప్పు పట్టుకోలేకపోయిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి**

చంద్రబాబు పదేళ్లు సీఎంగా ఉన్న తర్వాత ఓడిపోయారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కోర్టుల్లో ఉన్న పిటిషన్లకు లెక్కలేదు. అధికారంలోకి వచ్చిన తర్వాత చేయించని విచారణ లేదు. కేబినెట్ సబ్ కమిటీలు, అసెంబ్లీ కమిటీలకు లెక్కలేదు. వారు చంద్రబాబు పదేళ్ల పాలనను నఖశిఖ పర్యంతం పరిశీలించినా అసలు ఒక్కతప్పునూ పట్టుకోలేకపోయారు. ఒక్క కేసునూ పెట్లలేకపోయారు. అప్పుడే చంద్రబాబు క్లీన్ ఇమేజ్ ను వైఎస్ గట్టిగా చూపించారు.

**తప్పుడు పిటిషన్ల వేసి స్టేలంటూ సత్య ప్రచారాలు**

అయితే చంద్రబాబుపై తప్పుడు పిటిషన్లు వేసి ఆయనపై బురత చల్లే ప్రయత్నాలను మాత్రంమ ఎప్పుడూ మానుకోలేదు. పైగా స్టేలు తెచ్చుకున్నారంటూ తప్పుడు ప్రచారాలు చేసేవారు. ఆ ప్రచారాలు పీక్ స్టేజ్ లో జరిగేవి. నిజం ఏమిటంటే.. చంద్రబాబుపై ఎప్పుడూ క్సేలు పెండింగ్ లేవు. స్టేల మీద అసలు లేనేలేవు. విచారణ జరిగితే కొట్టివేశారు. లేకపోతే పెండింగ్ లో ఉన్నాయి. ఇప్పటికి ఏ కేసులోనూ ఆధారాలు చూపించలేకపోయారు.

**ఒక్క రూపాయి అవినీతిని చూపించలేక తప్పుడు కేసులు పెట్టిన జగన్**


జగన్ రెడ్డి సీఎం అయిన తర్వాత క్క రూపాయి అవినీతి చేశారని నిరూపించలేకపోయారు. ఫలానారూపాయి ఆయనకు అలంచంగా వచ్చిందని ఒక్క రూపాయికి సాక్ష్యాలను కోర్టు ముందుంచలేకపోయారు. అయినా తన చేతిలో అధికారం ఉంది కాబట్టి సగం సమాచారం దాచి పెట్టి సగం తప్పుడు సమాచారం ప్రచారం చేసి.. కేసులు పెట్టి జైల్లో వేశారు. బెయిల్ ఇచ్చేటప్పుడే కోర్టు కనీస ఆధారాలు లేవని స్పష్టం చేసింది ఈ కేసుల్లో నిజానిజాలు త్వరలోనే తేలనున్నాయి. చంద్రబాబు రాజకీయాల్లో ఉన్నారు ఆయన అధికారంలో ఉన్నప్పుడు ఎవర్నీ తప్పుడు కేసుల్లో ఇరికించలేదు. తప్పు చేసిన వారిని రాజకీయ కక్ష సాధింపులు అని అంటారేమో అని వదేలిసి ఉంటారు. కానీ చంద్రబాబును మాత్రం రాజకీయ ప్రత్యర్థులు వెంటాడారు. కానీ అవి చంద్రబాబు కడిగిన ముత్యం అని నిరూపించడానికే ఉపయోగపడ్డాయి.

# విజయ సాయిరెడ్డి కూతురికి హైకోర్టు మరో షాక్-అదీ వదలొద్దని ఆదేశం..!




అమరావతి : వైఎస్సార్సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తెకు హైకోర్టులో మరో ఎదురుదెబ్బ తగిలింది. గతంలో ఇచ్చిన ఓ ఆదేశం అమల్లో భాగంగా తాజాగా ఆమెకు హైకోర్టు మరో షాకిచ్చింది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో సాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి విశాఖలో నిర్మించుకున్న ఓ కట్టడం అక్రమమని తేల్చిన హైకోర్టు...దాన్ని కూల్చేయాలని ఆదేశాలు ఇచ్చింది. అంతటితో ఆగకుండా ఇదే అంశంలో ఆమెకు మరో షాకిస్తూ తాజాగా జీవీఎంసీకి ఆదేశాలు జారీ చేసింది. విశాఖ బీచ్ రోడ్డులో సీఆర్ఈజడ్ నిబంధనలు ఉల్లంఘించి నేహారెడ్డి నిర్మించిన ఓ కాంక్రీట్ కట్టడాన్ని జీవీఎంసీ పట్టించుకోవడం లేదని గతంలో జనసేన కార్పోరేటర్ పీతల మూర్తి యాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించన హైకోర్టు.. దాన్ని కూల్చేయాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో జీవీఎంసీ అధికారులు ఆ కట్టడాన్ని తాజాగా కూల్చేశారు. అయితే దీనిపై తదుపరి విచారణలో హైకోర్టు ఆ కూల్చివేతకు అయిన ఖర్చు కూడా నేహారెడ్డి నుంచే వసూలు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో హైకోర్ట ఆదేశాలు ఆమెకు మరో షాకిచ్చినట్లయింది. నేహారెడ్డి అక్రమ నిర్మాణంపై హైకోర్టులో జరిగిన విచారణలో ప్రభుత్వ న్యాయవాది ఆమెకు షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన హైకోర్టు ధర్మాసనం.. ఆ నిర్మాణం కూల్చివేతతో పాటు అందుకు అయిన ఖర్చు కూడా ఆమె నుంచి వసూలు చేయాలని, ఆ వివరాలు కూడా కోర్టుకు సమర్పించాలని ఆదేశాలు ఇచ్చింది. దీంతో గతంలో ఇదే నిర్మాణాన్ని చూసీ చూడనట్లు వదిలేసి, ఆ తర్వాత కోర్టు ఆదేశాలతో కూల్చిన జీవీఎంసీ అధికారులు అందుకు తామే ఖర్చుపెట్టారా లేక ఆ ఖర్చును నేహారెడ్డి నుంచి వసూలు చేస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది.

# కౌశిక్‌రెడ్డీ.. నేనే మీ ఇంటికొస్తా.. తట్టుకునే దమ్ముందా?: ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఫైర్



హైదరాబాద్: భారాస ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీఏసీ ఛైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్‌రెడ్డిలాంటి కోవర్టులకు తన గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. అరెకపూడి ఇంటికి వెళ్లి భారాస కండువా కప్పుతానని కౌశిక్‌రెడ్డి సవాల్ విసిరారు. దాన్ని స్వీకరిస్తున్నట్లు అరెకపూడి గాంధీ తెలిపారు. తన ఇంటికి కౌశిక్‌రెడ్డి రాకపోతే.. తానే ఆయన ఇంటికి వెళతానని వ్యాఖ్యానించారు. అరెకపూడి తన నివాసం వద్ద మీడియాతో మాట్లాడారు. అనంతరం తన అనుచరులతో కలిసి కౌశిక్‌రెడ్డి నివాసానికి బయల్దేరి వెళ్లారు.

**కోవర్టులకు నా గురించి మాట్లాడే అర్హత లేదు**

“మీ ఇంటికొస్తా.. జెండా ఎగరేస్తా అంటే మేం ఖాళీగా ఉన్నామా? కేసీఆర్ లాంటి పెద్ద మనుషులు అలాంటి వ్యాఖ్యలు చేస్తే స్వాగతించేవాడిని. నాతోటి శాసనసభ మిత్రులు అడిగినా బదులిచ్చేవాడిని. ఎన్నికల్లో గెలిపించకపోతే చనిపోతా అని భయపెట్టి ఎమ్మెల్యేగా గెలిచిన కౌశిక్‌రెడ్డిలాంటి కోవర్టులకు నా గురించి మాట్లాడే అర్హత లేదు. శేరిలింగంపల్లి నుంచి ప్రజలు నన్ను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు.. వారికి సమాధానమిస్తా. అంతేకానీ.. కౌశిక్‌రెడ్డికి జవాబు చెప్పాల్సిన అవసరం లేదు. నేనే మీ ఇంటికొస్తా.. తట్టుకునే దమ్ముందా?” అని అరెకపూడి గాంధీ సవాల్ విసిరారు. మరోవైపు అరెకపూడి గాంధీ, కౌశిక్‌రెడ్డి నివాసాల వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌశిక్‌రెడ్డిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు. కొండాపూర్‌లోని ఆయన నివాసం నుంచి బయటకు రాకుండా పోలీసులు మోహరించారు. అరెకపూడి గాంధీని ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) ఛైర్మన్‌గా నియమిస్తూ ఇటీవల శాసన సభాపతి నిర్ణయం తీసుకున్నారు. తమ పార్టీ తరఫున గెలిచి ఫిరాయించిన ఎమ్మెల్యేకు పీఏసీ ఛైర్మన్ పదవి ఇవ్వడంపై భారాస నేతలు విమర్శలు చేస్తున్నారు.

# మహిళలకు రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు..!



న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికల వేడి క్రమంగా పుంజుకుంటోంది. ఇక జమ్మూలో ప్రధాన పార్టీ నేతలు తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇప్పటికే బీజేపీ నుంచి కేంద్రమంత్రి అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్‌లు పర్యటించగా...తాజాగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జమ్మూ కాశ్మీర్‌లో పర్యటించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖర్గే జమ్మూ కాశ్మీర్ ప్రజలపై వరాలు కురిపించారు. దేశంలో ఏ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ చాలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ప్రచారం నుంచి పోలింగ్ వరకు చాలా జాగ్రత్తగా పావులు కదుపుతోంది. ఇప్పటికే ఆయా రాష్ట్రాల అవసరాలకు తగ్గట్టుగా గ్యారెంటీ పథకాలతో హామీలు ఇస్తూ వెళుతోంది. తాజాగా జమ్మూ కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తాము అధికారంలోకి వస్తే ఎలాంటి వరాలు ప్రజలకు ఇస్తారో చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌లో కాంగ్రెస్ నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీలు పొత్తుతో బరిలో దిగనున్నాయి. ఇక తాము అధికారంలోకి వస్తే చిన్న వ్యాపారాలు చేసుకునే మహిళలకు రూ.5 లక్షలు వడ్డీ లేని రుణాలను ఇస్తామని హర్గే హామీ ఇచ్చారు. దీంతో పాటు మరో ఐదు హామీలను కూడా ఖర్గే ఇచ్చారు. రాష్ట్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటు అయితే ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తామన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కుటుంబంలోని ప్రతి వ్యక్తికి 11 కిలోల ఆహార ధాన్యాలు అందించే కార్యక్రమం పునరుద్ధరిస్తామని తెలిపారు. కుటుంబాన్ని ముందుండి నడిపించే గృహిణులకు నెలకు రూ.3000 ఇస్తామని వెల్లడించారు. మన్మోహన్ సింగ్ హయాంలో హామీ ఇచ్చినట్లుగా వలస వచ్చిన కాశ్మీరీ పండిట్లకు పునరావాసం ఏర్పాటు నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఇక ఓబీసీ కేటగిరీకి రాజ్యాంగం కల్పించిన అన్ని హక్కులను కల్పిస్తామని చెప్పిన ఖర్గే... జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర హోదా, ఉభయసభలను పునరుద్దరించేందుకు పార్టీ కృషి చేస్తుందని చెప్పారు. ఇక మోదీ ప్రభుత్వంపై ఖర్గే విమర్శల ఎక్కుపెట్టారు. హిందూ ముస్లింల మధ్య చిచ్చుపెట్టేలా మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు. జమ్మూ కాశ్మీర్ ప్రజలను పేదరికంలోనే మగ్గేలా వ్యవహరిస్తోందని విమర్శించిన ఖర్గే... హోంమంత్రి అమిత్ షా అబద్ధాల మీద అబద్దాలు చెబుతున్నారన్నారు. మోదీ ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి పదేళ్లు గడిచిందని గుర్తు చేసిన ఆయన, జమ్మూ కాశ్మీర్‌లో లక్ష మందికి ఉద్యోగాలు ఇవ్వలేని వారు ఐదు లక్షల ఉద్యోగాలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. జమ్మూ కాశ్మీర్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఈ ఉద్యోగాలు భర్తీ చేసే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎన్డీయే సర్కార్ జమ్మూ కాశ్మీర్ అభివృద్ధి పై దృష్టి సారించలేదని చెప్పిన ఖర్గే.. ఒక్క పరిశ్రమను కూడా స్థాపించలేదని గుర్తు చేశారు.

# Villagers Fail To Rescue Cow As It Gets Eaten By 16-Foot Giant Python, Scary Visuals Surface

Villagers in Chitrahat, Agra failed recently to rescue a cow being preyed and eaten alive by a Giant Python. The python which was described to be 16 feet long attacked a cow and swallowed it reportedly in the presence of locals, who were unable to shoo away the fierce reptile and rescue the cow.In a few disturbing visuals shared on X by journalist Naseem Ahmad, the cow was stopped angled to death by the predator.It was learned that the villagers had alerted the shocking incident soon after they come across the python attacking and killing the cow in their area, however, the X post by the journalist stated the forest officials couldn't reach the spot in time to rescue the animal. "The forest department team did not reach on receiving the information. The villagers themselves pulled the cow out of the python's clutches with the help of a stick," it read while pointing out the villagers failed in their attempt to save the cow from death.The video of the scary attack is going viral online. It doesn't entirely show the giant python attacking the cow in Agra, but highlights the efforts taken by the villagers to save the cow from horror. Despite their attempt to control the reptile and stop its brutal action towards to rescue the cow alive.

# Chinese Steel Causes Upheaval Among Indian Companies; Government Takes Major Step



In the first seven months of 2024, India imported 1.5 million tons of steel from China. This is a 66.7% increase compared to the 900,000 tons imported during the same period last year.The price of steel imported from China is significantly lower than that produced by domestic companies, increasing competition in the Indian market.This surge in imports has directly impacted domestic companies, leading to a drop in demand for local steel. Consequently, domestic steel prices have fallen to their lowest level in three years. Major industry players such as Tata and Jindal Steel are struggling with this situation, and medium-sized businesses are also facing difficulties. Approximately 35% of steel companies in the Small and Medium Enterprises category have had to shut down their plants between July and September. India ended the previous fiscal year as a net importer of steel from China, and these concerns have been raised with the government by companies like Tata and Jindal.

**Government's Action**

According to Naveen Jindal, Chairman of Jindal Steel and Power Limited, the issue has been brought to the government's attention. Jindal stated, "We have requested the government to take strong measures to protect domestic industries. We wrote a letter to the Finance Minister and the Steel Minister… This is an extremely competitive business and prices in India are already among the lowest in the world, yet cheaper steel continues to be imported into the country."

**India's Government Response**

In response to concerns from domestic steel producers, the central government has increased the import duties on certain steel products from China and Vietnam to 12-30%. The Ministry of Finance issued an order on September 10 regarding this. According to the order, welded stainless steel pipes and tubes will be subject to import duties for the next five years. However, India's Foreign Minister S. Jaishankar has stated that trade between India and China is not being halted. He noted that the issue concerns the sectors and conditions under which trade is conducted. It is noteworthy that Chinese President Xi Jinping recently met with Vietnamese leader Lam in Beijing.

# Mamata cracks the whip on TMC cadres after flak over sexist remarks by party leaders

Facing backlash for controversial statements made by her party members on the RG Kar rape and murder case, West Bengal Chief Minister Mamata Banerjee has jumped in to save the already tarnished image of Trinamool Congress.Banerjee, who has been crticised for comments made by her party members Udayan Guha and Lovely Maitra, has strictly instructed her ministers and MLAs to remain shut and avoid making any comments in the rape and murder case of a 31-year-old junior doctor at RG Kar Medical College and Hospital in West Bengal's Kolkata.

**Damage control**

Slammed, criticised and lambasted for over a month now, Trinamool Congress got into murky waters after West Bengal minister and Dinhata MLA Udayan Guha, and MLA Lovely Maitra made remarks that irked the protesters and people at large.Banerjee's latest diktat came as a damage control as her party struggles to keep its reputation that has been tarnished since August 9 following the rape and murder of an on-duty doctor at state-run RG Kar Hospital.

**TMC MLAs controversial remarks**

Guha recently made a sexist remark saying that those participating in the 'Night Freedom Rally' to demand justice for the trainee doctor should not call him "if your husband beats you up."Another local leader of Bengal's Ashokenagar, Atish Sarkar, in a viral video was seen threatening protesters demanding justice for junior doctor who's body, raped and murdered, was found in the seminar hall of RG Kar hospital on August 9.In the viral clip, Sarkar was heard saying a gathering: "Didi has instructed us to hiss… Those of you who are abusing Didi, engaging in her character assassination, if we make obscene posters of your mothers and sisters and put them on your walls, you won't be able to remove them. That day is going to come soon."MLA Lovely Maitra also sparked controversy after labelling the protesting doctors "butchers"."Doctors are turning into



butchers in the name of protests. The poor and underprivileged people who come from interior parts, rural areas of Bengal seeking medical treatment at government hospitals, those who cannot afford treatment at private hospitals, they are suffering. They are not being treated. Are they (doctors) human? Is this humane?" she said.Sources in TMC told CNN-News18 that the top leaders of the party are upset with the stray comments being made by MLAs and councillors despite the CM and the seniors choosing to remain quiet on the allegations.

# Nitish Kumar Apologizes at Lalu Yadav's House! Political Uproar in Bihar

Rashtriya Janata Dal (RJD) leader and former Deputy Chief Minister of Bihar, Tejashwi Yadav, has made a sensational revelation. He claimed that Nitish Kumar came to his house and apologized with folded hands in front of his mother.After this incident, we decided to support him. Tejashwi further said that his party has revived Nitish Kumar politically not once but twice.Following Tejashwi Yadav's claim, Bihar's political scene has erupted. Tejashwi also stated that he has a video recording of Nitish Kumar apologizing during that moment.



Nitish Joined the Grand Alliance Twice

Nitish Kumar, the Chief Minister of Bihar, has left the National Democratic Alliance (NDA) twice and joined the opposition alliance with RJD and Congress. The first time was in 2013 when he broke ties with the NDA. In 2015, he formed an alliance with Congress and the Left to contest the Bihar Assembly elections. After winning the elections, he became the Chief Minister but switched sides in 2017, leaving the Grand Alliance to return to the NDA.In 2022, Nitish switched sides again, rejoining the Grand Alliance. Before the 2024 Lok Sabha elections, he made yet another return to the NDA. Currently, Nitish Kumar is with the NDA and has repeatedly stated that he will not leave it again.

# "CJI compromised separation of powers between Executive, Judiciary,"

Prime Minister Narendra Modi participated in Ganpati Puja at the residence of Chief Justice of India DY Chandrachud, raising concerns from many about the independence of the judiciary.One of the critics was veteran lawyer Indira Jaising.Jaising alleged that the CJI has compromised the separation of powers between the Executive and Judiciary, responding to a video of Modi at the Ganesh Chaturthi festival."Chief Justice of India has compromised the separation of powers between the Executive and Judiciary. Lost all confidence in the independence of the CJI," Jaising, one of India's most respected senior advocates and former Additional Solicitor General, posted on X.She further called on the Supreme Court Bar Association of India (SCBA) to condemn "this publicly displayed compromise of the CJI's independence from the Executive." Jaising also mentioned SCBA President Kapil Sibal in her post.On Wednesday, Prime Minister Modi was seen in a video participating in Ganpati Puja at CJI Chandrachud's residence, where Chandrachud and his wife Kalpana Das welcomed him. Modi was seen performing the puja, wearing a traditional Maharashtrian cap during the celebrations."That is the state of the republic….ladies and gentlemen. Jai Hind," read post by RJD MP Manoj Jha.

# Kolkata Cop Mocks Doctors' Protests Over RG Kar Incident, Inquiry Initiated




A Kolkata Police official has shared a post on social media, mocking the doctors' protests over the RG Kar rape and murder case, stirring a fresh row.He wrote, "Tora din raat jai jagis na keno, 0 chili, 0 thakbi (Even if you protest day and night, you were a zero and remain one forever)."According to sources, Patuli Thana Officer-In-Charge, Tirthankar Dey, shared the distasteful comment on agitating doctors, calling them "comrades".Reacting to the development, the police department has launched an inquiry against Dey.Doctors' ProtestDoctors and healthcare professionals have been holding protests seeking better safety laws, a better work environment and justice for the 31-year-old trainee doctor, who was found raped and murdered at Kolkata's state-run RG Kar Medical College and Hospital on August 9.Even as the Supreme Court and state government urged doctors to resume work, junior doctors in Kolkata on Thursday continued their sit-in outside the West Bengal Health Department's office as well as their 'cease work'.The agitating doctors have been demonstrating outside the 'Swathya Bhavan' for over 40 hours. On Wednesday, the government had rejected the doctors' demands for Chief Minister Mamata Banerjee's presence and a live broadcast as preconditions for talks to resolve the impasse.A large number of police personnel have been deployed in and around 'Swathya Bhavan' at Salt Lake, and traffic movement was regulated."We will continue our agitation and 'cease work'. But, we did not want to continue this. The state government is not open to holding any meetings with us. And, we want to make it clear that there is no politics behind our stir," one of the protesting doctors told news agency PTI.Meanwhile, healthcare services at state-run hospitals remained crippled on Thursday, as the 'cease work' by the junior doctors entered the 34th day.

రాయల్ సినిమా




రాయల్ స్పోర్ట్స్

# జాన్వీకి డబ్బింగ్.. అనసూయ ఏమందంటే?

బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్.. స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ దేవర మూవీతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తున్న విషయం తెలిసిందే. తెలుగులో తారక్ అంటే చాలా ఇష్టమని అనేకసార్లు చెప్పిన అమ్ముడు.. ఇప్పుడు ఫేవరేట్ హీరో మూవీతోనే అడుగుపెడుతోంది. కొరటాల శివ తెరకెక్కిస్తున్న ఆ సినిమాలో తంగం పాత్రలో అచ్చ పల్లెటూరి అమ్మాయిలా కనిపించనుంది. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ఆమె లుక్స్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది.అయితే మేకర్స్ రీసెంట్ గా ట్రైలర్ ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తెలుగు ట్రైలర్ వచ్చాక.. అంతా జాన్వీ కోసమే మాట్లాడుకుంటున్నారు. తెలుగు పూర్తిగా రాని ఆమె.. డైలాగ్స్ ఎలా చెప్పిందని అనుకున్నారు. కానీ జాన్వీకి తెలుగు స్టార్ యాంకర్, నటి అనసూయ డబ్బింగ్ చెప్పినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని గుర్తించిన నెటిజన్లు.. సోషల్ మీడియాలో ఫుల్ పోస్టులు పెడుతున్నారు. నేచురల్ గా బాగా సింక్ అయిందని అంటున్నారు.దీనిపై అనసూయ లేదా మేకర్స్ ఇప్పటి వరకు అఫీషియల్ గా చెప్పకపోయినా.. మూవీ లవర్స్ మాత్రం ఆమెనే డబ్బింగ్ చెప్పిందని ఫిక్స్ అయ్యారు. అదే సమయంలో అనసూయ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు వైరల్ గా మారింది. "నొప్పించే లేదా పాజిటివ్ గా తీసుకున్న విషయాన్ని పక్కన పెట్టండి. నేను దానిని ఫన్నీగా భావిస్తున్నా. వారు ఆలోచించినదే.. అనుకున్నదే నిజమని అసలు కొందరు ఎలా భావిస్తారు" అని అడిగింది.'

# ఎన్టీఆర్ కి 'సలార్' కంపోజర్ సర్‌ప్రైజ్




యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ తో పాటు పాన్ ఇండియా సినీ ప్రేమికులు, ఇండస్ట్రీకి చెందిన అన్ని వర్గాల వారు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'దేవర' సినిమా విడుదలకు సిద్ధం అయింది. ఈనెల 27న ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల కాబోతున్న 'దేవర' సినిమా ప్రమోషన్స్ లో భాగంగా ఇటీవల ముంబైలో పర్యటించిన ఎన్టీఆర్ అంతకు ముందు కుటుంబ సభ్యులతో కలిసి దైవ దర్శనం కోసం కర్ణాటక వెళ్లిన విషయం తెల్సిందే. ఆ సమయంలో పలువురు కన్నడ స్టార్స్ ను ఎన్టీఆర్ కలిశాడు. ముఖ్యంగా రిషబ్ శెట్టితో ఎన్టీఆర్ ఎక్కువ సమయం కలిసి ఉండటం సోషల్ మీడియాలో కనిపించింది.కర్ణాటక వెళ్లిన సమయంలో దర్శకుడు ప్రశాంత్ నీల్ ఇంకా రిషబ్ శెట్టితో కలిసి ఎన్టీఆర్ 'సలార్' సంగీత దర్శకుడు రవి బస్రూర్ స్టూడియో ను సందర్శించాడు. ఆ సమయంలో ఎన్టీఆర్ కు రవి టీం సాదర స్వాగతం పలికింది. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబోలో రూపొందబోతున్న సినిమాకు రవి బస్రూర్ సంగీతాన్ని అందించబోతున్నాడు. అందులో భాగంగా తాజాగా ఆయన స్టూడియోను ఎన్టీఆర్ సందర్శించడంతో పాటు, టీం మెంబర్స్ తో కొద్ది సమయం ముచ్చటించి, తన సినిమాకు ఎలాంటి సంగీతాన్ని ఇవ్వబోతున్నారు అనే విషయాల గురించి చర్చించారని సమాచారం అందుతోంది.ఎన్టీఆర్ తన స్టూడియోకు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన సంగీత దర్శకుడు రవి బస్రూర్ సర్‌ప్రైజింగ్ గా ఒక నిమిషం నిడివితో వీడియోను విడుదల చేశాడు. అందులో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో పాటు, లిరిక్స్ ఉన్నాయి. వీడు నడిచే దారి... అంటూ ఎన్టీఆర్ పై ప్రత్యేకంగా రాసిన పాటకు రవి టీం ట్యూన్ చేసి స్టూడియోను చూసేందుకు ఎన్టీఆర్ వచ్చినప్పటి విజువల్స్ ను వేయడం జరిగింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ వీడియో తెగ వైరల్ అవుతోంది. రవి బస్రూర్ చేసిన ఈ నిమిషం పాట చాలా పవర్ ఫుల్ గా ఆకట్టుకునే విధంగా ఉందంటూ ఫ్యాన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు.ప్రస్తుతం ఎన్టీఆర్ 'దేవర' సినిమా పబ్లిసిటీ పనుల్లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా తర్వాత వార్ 2 షూటింగ్ ను ముగించబోతున్నాడు. వచ్చే ఏడాదిలో ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సినిమా ను మొదలు పెట్టబోతున్నాడు. సలార్ 2 సినిమా తర్వాత ఎన్టీఆర్ తో ప్రశాంత్ నీల్ సినిమా చేయబోతున్నాడు. దేవర సినిమా ఫలితం పై ఎన్టీఆర్ తో పాటు ప్రేక్షకులు అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. రికార్డ్ స్థాయి వసూళ్లను దక్కించుకోవడం ఖాయం అని, దేవర మేకర్స్ చాలా నమ్మకంగా ఉన్నారు. ఎన్టీఆర్ కి జోడీగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా దేవర సినిమాలో కనిపించబోతుంది. బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ ఈ సినిమాలో కీలక పాత్రలో నటించాడు. దేవర పార్ట్ 2 వచ్చే ఏడాది చివర్లో మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి.

# ఆస్ట్రేలియాలో చరణ్ కఠోర శ్రమ..!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ త్వరలో గేమ్ ఛేంజర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఆ భారీ బడ్జెట్ సినిమాను దిల్ రాజు నిర్మించాడు. ఈ ఏడాది చివర్లో ఈ సినిమాను విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. గేమ్ ఛేంజర్ విడుదలకు ముందే బుచ్చిబాబు దర్శకత్వంలో సినిమాను చేసేందుకు చరణ్ రెడీ అయ్యాడు. స్పోర్ట్స్ డ్రామాగా రూపొందబోతున్న ఆ సినిమా కోసం చరణ్ ప్రస్తుతం ఆస్ట్రేలియాలో కఠోర శ్రమ పడుతున్నట్లుగా మెగా కాంపౌండ్ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఈ నెల ఆరంభంలో రామ్ చరణ్ ఆస్ట్రేలియాకు వెళ్లాడు. పక్కా అథ్లెటిక్ లుక్ కోసం చరణ్ అక్కడ ప్రత్యేక శిక్షణ పొందుతూ, కఠోర శ్రమ పడుతూ వర్కౌట్ లు చేస్తున్నాడట. అంతర్జాతీయ స్థాయి అథ్లెట్స్ కి ట్రైనింగ్ ఇచ్చే ప్రముఖ ట్రైనర్ వద్ద చరణ్ ప్రస్తుతం వర్కౌట్స్ చేస్తున్నాడు. నాలుగు వారాల వర్కౌట్స్ తర్వాత చరణ్ ఇండియాకు రాబోతున్నాడు. చరణ్ తిరిగి వచ్చిన వెంటనే బుచ్చిబాబు సినిమా ను మొదలు పెట్టాలని ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేస్తున్నాడు. గత కొన్ని రోజులుగా హైదరాబాద్ శివారు ప్రాంతంలో ఒక భారీ పల్లెటూరు సెట్ ను నిర్మాణం చేస్తున్నారు.కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ఆ సెట్ లోనే సినిమాకు సంబంధించిన మెజార్టీ సన్నివేశాలను చిత్రీకరించబోతున్నారు. అందుకే ఆ సెట్ పై అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ నిర్మాణం చేస్తున్నారని సమాచారం అందుతోంది. రామ్ చరణ్ ను ఒక పల్లెటూరు అథ్లెట్ గా దర్శకుడు బుచ్చిబాబు ఈ సినిమాలో చూపించబోతున్నాడు. నిజ జీవిత సంఘటనల ఆధారంగా కల్పిత పాత్రలతో, సినిమాటిక్ గా రూపొందబోతున్న ఈ సినిమాలో చరణ్ లుక్ చాలా స్పెషల్ గా ఉంటుందని మెగా ఫ్యామిలీ సన్నిహితులతో పాటు, చిత్ర యూనిట్ సభ్యులు చాలా నమ్మకంగా చెబుతున్నారు. మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో సుకుమార్ రైటింగ్స్ తో కలిసి నిర్మిస్తున్న ఈ సినిమాకు 'పెద్ది' అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాలో చరణ్ కు జోడీగా జాన్వీ కపూర్ నటించబోతున్నట్లుగా అధికారిక ప్రకటన వచ్చింది. ఆ మధ్య సినీ ప్రముఖుల సమక్షంలో లాంచనంగా సినిమా షూటింగ్ ప్రారంభం అయింది. దసరా తర్వాత సినిమాను సెట్స్ పైకి తీసుకు వెళ్లే ఉద్దేశ్యంతో మేకర్స్ ఉన్నారు. ఇప్పటికే సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ చివరి దశకు చేరడంతో పాటు చరణ్ లుక్ కూడా దాదాపుగా ఫైనల్ అయింది. వచ్చే ఏడాదిలోనే సినిమా ను విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారు.

# మెకానిక్ రాకీ రీ షూట్.. ఎందుకంటే..



విభిన్న కథలతో మూవీస్ చేస్తూ హీరోగా తన ఇమేజ్ పెంచుకుంటూ వెళ్తోన్న నటుడు విశ్వక్ సేన్. యంగ్ హీరోలలో గ్యాప్ తీసుకోకుండా బ్యాక్ టూ బ్యాక్ ప్రాజెక్ట్స్ చేస్తున్న స్టార్ గా విశ్వక్ సేన్ ఉన్నాడు. ఏ ఏడాది గామి, గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలతో విశ్వక్ సేన్ ఇప్పటికే ప్రేక్షకుల ముందుకొచ్చాయి. ఈ రెండు సినిమాలు మంచి టాక్ సొంతం చేసుకున్నాయి.రెండు భిన్నమైన కథలతో వచ్చిన ఈ సినిమాలలో విశ్వక్ సేన్ పెర్ఫార్మెన్స్ కి విమర్శకుల ప్రశంసలు లభించాయి. ఇదిలా ఉంటే విశ్వక్ సేన్ హీరోగా రవితేజ ముళ్ళపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మెకానిక్ రాకీ సినిమాని అక్టోబర్ 31న రిలీజ్ చేయడానికి రెడీ అవుతున్నారు. కమర్షియల్ యాక్షన్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రం సిద్ధం అవుతోంది. రామ్ తాళ్ళూరి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు.నిజానికి ఇప్పటికే మూవీ షూటింగ్ కంప్లీట్ అయిపొయింది. మూవీ అవుట్ ఫుట్ కూడా బాగానే వచ్చిందంట. అయితే సినిమా సినిమాకి ప్రేక్షకులకి వీలైనంత కొత్తదనం ఇవ్వాలని పరితపించే విశ్వక్ సేన్ అవుట్ ఫుట్ విషయంలో ఎక్కడా రాజీ పడడు. ప్రేక్షకులకి కావాల్సింది ఇవ్వడం కోసం ఎంత కష్టమైన పడతాడనే అభిప్రాయం ఇండస్ట్రీలో ఉంది. బెస్ట్ ఇవ్వడం కోసం సీన్స్ ని మరింత ఇంప్రూవ్ చేయడం కోసం రీషూట్ చేయడానికి కూడా వెనుకాడడు.ఇప్పుడు మెకానిక్ రాకీ సినిమాలో కొన్ని సన్నివేశాలని మరింత బెటర్ మెంట్ కోసం రీషూట్ చేస్తున్నారనే మాట వినిపిస్తోంది. ఈ మూవీ కోసం ప్రత్యేకంగా ఒక మెకానిక్ షెడ్ సెట్ ని హైదరాబాద్ లో వేశారు. ఆ మెకానిక్ షెడ్ లోనే సన్నివేశాలు రీషూట్ చేస్తున్నారని టాక్ నడుస్తోంది. రిలీజ్ కి ఇంకా సమయం ఉండటంతో బెస్ట్ అవుట్ ఫుట్ తీసుకురావడం కోసం కొన్ని కీలకమైన సీక్వెన్స్ ని రీషూట్ చేస్తున్నారని టాక్.వీటిని వీలైనంత వేగంగా వాటిని కంప్లీట్ చేసి మూవీని రిలీజ్ డేట్ కి రెడీ చేయాలని అనుకుంటున్నారు. ఒక వేళ షూటింగ్ లేట్ అయితే నవంబర్ నెలలో ఏదో ఒక డేట్ చూసుకొని మెకానిక్ రాకీని రిలీజ్ చేయాలని అనుకుంటున్నారంట. త్వరలో ఈ రిలీజ్ డేట్ గురించి స్పష్టత వచ్చే అవకాశం ఉందనే మాట ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. ఈ చిత్రంలో విశ్వక్ సేన్ కి జోడీగా మీనాక్షి చౌదరి నటిస్తోంది.ఈ చిత్రం తర్వాత విశ్వక్ సేన్ రెండు సినిమాలని లైన్ లో పెట్టారు. అందులో లైలా ఒకటి. ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలైందని సమాచారం. దీని తర్వాత వచ్చే ఏడాది ఆరంభంలో కొత్త సినిమా షూటింగ్ స్టార్ట్ చేస్తాడని టాక్. అలాగే కృష్ణ చైతన్య దర్శకత్వంలో మరో మూవీ చేయలనే ఆలోచనలో ఉన్నారు.

# కీర్తి సురేష్ మూవీ.. ఈసారి ఏం జరుగుతుందో?



స్టార్ హీరోయిన్ కీర్తి సురేష్.. లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేస్తూ దూసుకుపోతున్న విషయం తెలిసిందే. గత ఏడాది తెలుగులో దసరాతో వచ్చి మంచి హిట్ అందుకున్న అమ్మడు.. ఆ తర్వాత మెగాస్టార్ చిరంజీవి భోళాశంకర్ లో కనిపించింది. ఇప్పటి వరకు మరో టాలీవుడ్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. ప్రస్తుతం తమిళంలో కన్నివీడి, రివాల్వర్ రీటా సినిమాల్లో నటిస్తోంది. త్వరలో బాలీవుడ్ లోకి బేబీ జాన్ మూవీతో ఎంట్రీ ఇవ్వనుంది కీర్తి.రీసెంట్ గా పొలిటికల్ కామెడీ మూవీ రఘు తాతతో కీర్తి సురేష్ ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఫ్యామిలీ మ్యాన్ వెబ్ సిరీస్ రైటర్ సుమన్ కుమార్ దర్శకత్వం వహించిన ఆ సినిమా.. ఆగస్టు 15వ తేదీన థియేటర్లలో విడుదలైంది. కేజీఎఫ్ ఫేమ్ హొంబలే ఫిల్మ్స్ నిర్మించిన రఘుతాత మూవీ.. మరికొద్ది గంటల్లో ఓటీటీలోకి వచ్చేయనుంది. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. అయితే రఘు తాత మూవీలో కీర్తి సురేష్ యాక్టింగ్ కు మంచి మార్కులు పడగా.. సినిమా మాత్రం అనుకున్న స్థాయిలో మెప్పించలేకపోయింది. చెప్పాల్సిన పాయింట్ ను డైటరెక్టర్ సరిగ్గా ప్రజెంట్ చేయకపోవడంతో హిట్ స్టేటస్ అందుకోలేకపోయింది. దీంతో మూవీ రిలీజ్ అయ్యాక.. ఎక్కడా ఎలాంటి టాక్ వినిపించలేదు. ఎప్పుడు థియేట్రికల్ రన్ కంప్లీట్ అయిందో కూడా తెలియదు. మూవీ రిలీజ్ కు ముందు కూడా బజ్ క్రియేట్ అవ్వలేదు. కేజీఎఫ్, కాంతార వంటి బ్లాక్ బస్టర్ హిట్లను రూపొందించిన హొంబలే ఫిల్మ్స్.. రఘు తాత నిర్మించడంతో సినిమాపై కొందరు మూవీ లవర్స్ మాత్రం అంచనాలు పెట్టుకున్నారు. కానీ సినిమా వాటిని అందుకోలేకపోయింది. మూవీ విషయంలో ట్రోల్స్, కామెంట్స్ రావడం పక్కన పెడితే.. రఘు తాత సినిమాను ఆడియన్స్ పూర్తిగా రిజెక్ట్ చేసేశారు. దీంతో మంచి టాలెంట్ ఉన్న కీర్తికి ఇది బాధపెట్టే విషయమే. అలా కీర్తి సురేష్ ఖాతాలోకి ఫ్లాప్ చేరింది. అయితే ఇప్పుడు ఓటీటీలోకి రఘు తాత మూవీ రాబోతోంది. థియేటర్లలో నిరాశపరిచిన పలు సినిమాలు.. ఓటీటీలో మాత్రం మంచి రెస్పాన్స్ అందుకుంటూ ఉంటాయి. మెసేజ్ ఓరియెంటెడ్ మూవీ అయిన రఘు తాత సెప్టెంబర్ 13వ తేదీ నుంచి ఓటీటీ లవర్స్ కు అందుబాటులోకి రానుంది. మరి ఈ సినిమా.. ఓటీటీలో ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో తెలియాలంటే వేచి చూడాలి.

# ఓవర్సీస్‌లో భారత్ దూకుడు.. విరాట్ సారథ్యంతో మొదలు: రికీ పాంటింగ్



గత కొన్నేళ్లుగా భారత్ విదేశాల్లో అద్భుతమైన ప్రదర్శన చేస్తోంది. దీనికి ప్రధాన కారణం దూకుడైన కెప్టెన్సీ. విరాట్ కోహ్లీ తన సారథ్య కాలంలో ఇలానే ఉండేవాడు.అతడికి తోడుగా అప్పుడు రవిశాస్త్రి ప్రధాన కోచ్‌గా ఉన్నాడు. వీరిద్దరి హయాంలోనే భారత్ ఆసీస్ గడ్డపై అద్భుత విజయాలు నమోదు చేసింది. ఆసీస్‌ను వారి దేశంలో ఓడించిన తొలి ఆసియా జట్టుగా టీమ్‌ఇండియా ఘనత సాధించింది. ఆ తర్వాత ఇంగ్లండ్‌ను కూడా ఓడించింది. ఇప్పుడు గౌతమ్ గంభీర్ – రోహిత్ శర్మ ఇదే దూకుడు కలిగిన ద్వయమే. అయితే, కోహ్లీ కెప్టెన్సీ నుంచే భారత్ విదేశాల్లో నిర్భయంగా ఆడేస్తోందని ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ వ్యాఖ్యానించాడు. ఐపీఎల్ కూడా భారత క్రికెట్‌లో కీలక పాత్ర పోషించినట్లు పేర్కొన్నాడు."భారత్ గబ్బాలో అద్భుత విజయం సాధించింది. ఇది గతంలో ఎప్పుడూ జరగలేదు. వారి బ్యాటర్లు పరిస్థితులను త్వరగా అర్థం చేసుకొని ఆడారు. ఆ తర్వాత సిరీసుల్లోనూ గెలిచారు. బిగ్ మ్యాచ్‌ల్లో నిర్భయంగా ఆడటం అలవర్చుకున్నారు. దీనింతటికి విరాట్ కోహ్లీ (%ఎఱతీఠ ఖశీష్ట్రశ్రీఱ%) కెప్టెన్సీతోపాటు ఐపీఎల్ లో కీలక పాత్ర పోషించాయి. గత పదేళ్లుగా నేను ఐపీఎల్‌ను దగ్గర నుంచి గమనిస్తూనే ఉన్నా. కుర్రాళ్లు దూకుడుగా ఆడేస్తున్నారు. తీవ్ర ఒత్తిడి ఉండే ఐపీఎల్ వంటి టోర్నీల్లో రాణించడం సాధారణ విషయం కాదు. ఒక్కసారి విఫలమైనా ఏమాత్రం వెనక్కి అడుగు వేయడం లేదు. అదేవిధంగా స్పిన్నర్ల కారా?నాగా ఉండే భారత్‌లో పేసర్లు ఎక్కువ మంది తయారుకావడం కూడా ఆ జట్టుకు కలిసొచ్చే అంశం.విరాట్ కోహ్లీ నాయకత్వంలో పేస్‌ను చాలా బాగా ప్రోత్సహించాడు. భారత క్రికెట్ టర్నింగ్ కావడంలో అతడూ కీలక పాత్ర పోషించాడు. రవిశాస్త్రితో కలిసి దూకుడు మంత్రం ప్రదర్శించాడు. ఆ తర్వాత భారత కోచ్‌గా ఉన్నప్పుడు రాహుల్ ద్రవిడ్ దానిని కొనసాగించాడు. కోహ్లీ వంటి ప్లేయర్ జట్టులో ఉంటే చాలా ప్రభావం చూపిస్తుంది. ఆటగాళ్లలో జోష్ తెప్పించడంతోపాటు నిర్భయంగా ఆడే లక్షణం అలవడుతుంది" అని పాంటింగ్ వ్యాఖ్యానించాడు. బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియా – భారత్ జట్ల మధ్య నవంబర్ రెండో వారం నుంచి ఐదు టెస్టుల సిరీస్ జరగనుంది.

**అరుదైన ఘనతకు దగ్గరగా విరాట్..**

బంగ్లాదేశ్‌తో సెప్టెంబర్ 19 నుంచి భారత్ రెండు టెస్టుల సిరీస్‌ను ఆడనుంది. ఈ క్రమంలో విరాట్ కోహ్లీ ఓ అరుదైన ఘనతకు చేరువగా ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగంగా 27వేలకుపైగా పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచే అవకాశం కోహ్లీ ముంగిట ఉంది. మరో 58 పరుగులు చేస్తే ఈ ఘనతను సాధిస్తాడు. సచిన్ 623 ఇన్నింగ్స్‌ల్లో 27 వేల పరుగులు చేయగా.. కోహ్లీ 591 ఇన్నింగ్స్‌ల్లో 26,942 పరుగులతో ఉన్నాడు. బంగ్లాతో టెస్టు సిరీస్‌లో మిగిలిన పరుగులను రాబడితే తొలి బ్యాటర్‌గా విరాట్ నిలుస్తాడు. ఓవరాల్‌గా 27వేలు కంటే ఎక్కువ పరుగులు చేసిన ఆటగాళ్లు ఇప్పటివరకు ముగ్గురే ఉన్నారు. సచిన్ (34,357) అగ్రస్థానంలో ఉండగా.. కుమార సంగక్కర (28,016), రికీ పాంటింగ్ (27,483) తర్వాత స్థానాల్లో కొనసాగుతున్నారు. ఈ ఏడాదే పాంటింగ్‌ను అధిగమించే అవకాశం కూడా కోహ్లీ ముంగిట ఉంది.

# భారత్‌తో టెస్టు సిరీస్.. పాక్‌ను ఓడించిన జట్టునే ప్రకటించిన బీసీబీ



సెప్టెంబర్ 19 నుంచి భారత్ – బంగ్లాదేశ్ జట్ల మధ్య రెండో టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. ఇప్పటికే టీమ్‌ఇండియా తొలి టెస్టు స్క్వాడ్‌ను ప్రకటించింది.తాజాగా బంగ్లాదేశ్ టెస్టు జట్టును వెల్లడించింది. పాకిస్థాన్‌ను వారి సొంత గడ్డపైనే ఓడించిన టీమ్ సభ్యులనే బంగ్లా క్రికెట్ బోర్డు ఎంపికచేయడం గమనార్హం. నజ్ముల్ షాంటో కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. బంగ్లాదేశ్ అల్లర్ల సమయంలో ఎంపీ పదవిని కోల్పోయిన షకిబ్ అల్ హసన్‌కు అవకాశం దక్కింది. పాక్‌పై అద్భుత శతకం సాధించిన సీనియర్ ఆటగాడు ముష్ఫికర్ రహీమ్‌ను తీసుకుంది. 16 మందితో కూడిన జట్టును బీసీబీ ప్రకటించింది. లెఫ్టార్మ్ పేసర్ షోరిఫుల్ ఇస్లామ్ గాయం కారణంగా సిరీస్‌కు దూరమయ్యాడు. పాక్‌తో తొలి టెస్టు సందర్భంగా గాయపడిన సంగతి తెలిసిందే. ఇంకా కోలుకోకపోవడంతో విశ్రాంతినిస్తూ బీసీబీ నిర్ణయం తీసుకుంది.బంగ్లాదేశ్ జట్టు ఇదే: నజ్మల్ షాంటో (కెప్టెన్), షద్మాన్ ఇస్లామ్, జకీర్ హసన్, మోమినల్ హక్, ముష్ఫికర్ రహీమ్, షకిబ్ అల్ హసన్, లిటన్ దాస్, మెహిదీ మిరాజ్, జకేర్ అలీ, తస్కిన్ అహ్మద్, హసన్ మహ్మద్, నహిద్ రానా, తైజుల్ ఇస్లామ్, మహ్ముదుల్ హసన్ జాయ్, నయీమ్ హసన్, ఖలీద్ అహ్మద్

టెస్టు సిరీస్ ఇలా..

తొలి టెస్టు: సెప్టెంబర్ 19 నుంచి సెప్టెంబర్ 23 వరకు (చెన్నై)

రెండో టెస్టు: సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 1 వరకు (కాన్పూర్)

తొలి టెస్టుకు మాత్రమే...

దులీప్ ట్రోఫీ తొలి రౌండ్ మ్యాచ్‌ల అనంతరం భారత జట్టును బీసీసీఐ ఎంపిక చేసింది. బంగ్లాదేశ్‌తో మొదటి టెస్టుకు మాత్రమే టీమ్‌ఇండియా స్క్వాడ్‌ను ప్రకటింటించిన సంగతి తెలిసిందే. చాన్నాళ్ల తర్వాత రిషభ్ పంత్ మళ్లీ సుదీర్ఘ ఫార్మాట్‌లోకి అడుగు పెట్టాడు.భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్‌కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, జస్ప్రీత్ బుమ్రా, యశ్ దయాళ్

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com